# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
28-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 38

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు

- ప్రతి నియోజకవర్గానికి 1000 మిషన్ల పంపిణీ
- తెలంగాణలో రేవంత్ సర్కారు సరికొత్త పథకం
- బీసీ మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

తెలంగాణలోని మహిళల కోసం రేవంత్ సర్కారు మరో సరికొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. మహిళలు ఇంటివద్దే స్వయం ఉపాధి పొందేలా.. వారికి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ప్రతి నియోజకవర్గంలో 1000 మంది చొప్పున మహిళలకు 100 శాతం సబ్సిడీతో

2లో

# ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం

## హాజరైన సీఎం రేవంత్, మంత్రులు



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమితులైన కోదండరాం, అజారుద్దీనతో శాసన మండలి చైర్మన గుత్తా సుఖేందర్‌రెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంతరెడ్డి స్వయంగా హాజరై నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశగౌడ్, మంత్రులు





# గులాబీ పార్టీలో కళావిహీనం!

- సందడి లేని ఆవిర్భావ దినం
- పాతికేళ్ల ప్రస్థానంలో ఎన్నడూ లేని కష్టం

“ తెలంగాణ రాజకీయాల్లో తిరుగులేని శక్తి గులాబీ పార్టీది. గత పాతికేళ్లలో ఎన్నో విజయాలను సొంతం చేసుకుంటూ.. నవ తెలంగాణను పాలించింది గులాబీ పార్టీ. అటువంటి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సందడి కరువైంది. గత పాతికేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈసారి పార్టీలో నిశ్శబ్దం ఆవహించింది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** ఏడాది కిందట వరకు అట్టహాసంగా ప్లీనరీలు, బహిరంగ సభలతో హోరెత్తించింది గులాబీ పార్టీ అగ్రనాయకత్వం. కానీ ఈసారి మాత్రం కేవలం జెండా ఆవిష్కరణలకే పరిమితం అయింది. కేటీఆర్ జెండాను ఆవిష్కరించి వేడుకలను మమా అనిపించేసారు.

- మిగతా 2వ పేజీలో

# గులాబీ పార్టీకి షాక్!



ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరాం..

గతంలో అడ్డుకున్న భారత రాష్ట్ర సమితి

పంతం పట్టి గవర్నర్ తో ప్రమాణస్వీకారం చేయించిన సీఎం రేవంత్

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పై కసరత్తు ప్రారంభం అయిందా? ఓ ముగ్గురిని క్యాబినెట్లో తీసుకుంటారా? ఓ ఇద్దరికీ ఉద్వాసన తప్పదా? ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణ క్యాబినెట్లో సమూల మార్పులు జరగనున్నాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. పనిలో పనిగా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు మార్పు ఉంటుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. మే నాలుగున ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత దీనిపై క్లారిటీ రానుంది.







# క్యాబినెట్లోకి ఆ ముగ్గురు

- ప్రొఫెసర్ కోదండరాంకు పక్కా
- విద్యాశాఖ కట్టబెట్టే అవకాశం
- ఈసారి రాములమ్మకు సైతం
- తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు స్థానం
- బీసీల కోటాలో డిప్యూటీ సీఎం హోదా?!

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

**కొత్తగా ముగ్గురికి..** ప్రస్తుతం తెలంగాణ క్యాబినెట్లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. కొత్తగా ముగ్గురిని క్యాబినెట్ లోకి తీసుకొని.. ఓ ఇద్దరిని బయటకు పంపుతారన్న ప్రచారం నడుస్తోంది. తరచు వివాదాస్పద వ్యాఖ్యలతో ప్రభుత్వంతో పాటు పార్టీకి ఇబ్బందులు తెచ్చి పెట్టిన ఓ ఇద్దరు మంత్రులను తొలగించడం ఖాయమని ప్రచారం నడుస్తోంది. అయితే ప్రధానంగా ఓ ముగ్గురు నేతలను క్యాబినెట్ లోకి తీసుకుంటారని టాక్ నడుస్తోంది. ప్రధానంగా ప్రొఫెసర్ కోదండరాం, విజయశాంతి, మహేష్ కుమార్ గౌడ్ పేర్లు వినిపిస్తున్నాయి. ఈ ముగ్గురికి మంత్రి పదవుల విషయంలో పార్టీ హై కమాండ్ తో పాటు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే క్యాబినెట్ నుంచి తొలగించే ఆ ఇద్దరు మంత్రులు ఎవరు అనేది హాట్ టాపిక్ అవుతోంది. అయితే తెలంగాణ

3లో



# అజ్జూ బాయ్ సేఫ్!

## మహమ్మద్ అజారుద్దీన్ మంత్రి పదవి పదిలం

### మరో మూడు రోజులు గడువు ఉండగా ఎమ్మెల్సీగా ఎంపిక

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** మహమ్మద్ అజారుద్దీన్.. పరిచయం అక్కర్లేని పేరు ఇది. 90వ దశకంలో భారత క్రికెట్కు చిరస్మరణీయమైన విజయాలను అందించిన సారథి. తన మణికట్టు మ్యాజిక్‌తో



# చమురు పైపులైన్లు పేలిపోతాయ్

- ఇరాన్ మూడు రోజుల్లో చర్చలకు రావాలి
- మా దిగ్బంధనంతో పైప్‌లైన్లపై ఒత్తిడి
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక
- మా పోర్టుల దిగ్బంధనాన్ని వెంటనే తొలగించాలి
- లేదంటే గల్ఫ్ దేశాల్లో పైపులైన్లు పేలుతాయి
- అమెరికాకు ఇరాన్ ఉపాధ్యక్షుడి కౌంటర్

# సమూల ప్రక్షాళన!

## పార్టీ కార్యవర్గాలను రద్దు చేసిన కేసీఆర్

## యువరక్తం ఎక్కించేందుకు ప్రణాళిక

## పార్టీ పూర్వవైభవం దిశగా గులాబీ బాస్ అడుగులు



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** గులాబీ బాస్ కెసిఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీలో నేతలందరి పదవులను తీసేశారు. కార్యవర్గాలను పూర్తిగా రద్దు చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేళ ఈ అనుష నిర్ణయం తీసుకోవడం విశేషం. పార్టీని క్షేత్రస్థాయి నుంచి ప్రక్షాళన చేసే ఉద్దేశంతో ప్రస్తుతం ఉన్న రాష్ట్ర, జిల్లా కార్యవర్గ కమిటీలన్నింటినీ రద్దు చేస్తున్నట్లు కేసిఆర్ ప్రకటించారు. మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పార్టీ యంత్రాంగాన్ని పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయం తీసుకోవడం విశేషం.

2లో

# బెంగాల్ లో బీజేపీ సర్కారే

- ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి వస్తా
- టీఎంసీది రాజకీయ హింస- ప్రధాని మోదీ
- బెంగాలీలకు ప్రధాని భావోద్వేగ లేఖ
- నిశ్చింతగా ఓటేయండి : అమితషా
- ముగిసిన తుది విడత ఎన్నికల ప్రచారం

పశ్చిమ బెంగాల్‌లో ఈసారి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెల్లడించాక బీజేపీ ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమానికి వస్తానన్నారు. సోమవారం తుది విడత అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో బరాక్‌పోర్‌లో మాట్లాడుతూ..



2లో




# గులాబీ పార్టీలో కళావిహీనం!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా కూడా పార్టీ శ్రేణుల్లో సందడి లేకుండానే ఆవిర్భావ దినోత్సవాన్ని ముగించారు.

**వరుస పరిణామాలతో..**

గులాబీ పార్టీ శ్రేణులను వరుస పరిణామాలు తీవ్ర షాక్ కు గురిచేస్తున్నాయి. అధికారం కోల్పోయిన నైరాస్యం ఒకవైపు.. వరుసగా ఎదురవుతున్న సంక్షోభాలు మరోవైపు పార్టీని మరింతగా కృంగదీస్తున్నాయి. క్యాడర్లో ఉత్సాహం నింపేలా అధినాయకత్వం నుంచి పెద్దగా ప్రయత్నాలు జరగడం లేదు. అందుకే ఆవిర్భావ దినోత్సవ మొక్కుబడి తంతులా ముగిసింది. ఈ ఏడాది ఆవిర్భావ దినోత్సవం వేళ రాజకీయంగా మరో ఆసక్తికర పరిణామం జరిగింది. కెసిఆర్ కుమార్తె కవిత టిఆర్ఎస్ పేరుతో కొత్త పార్టీని ప్రకటించడం భారత రాష్ట్ర సమితిలో ప్రకంపనలు రేపింది. తండ్రి కెసిఆర్ వారసత్వాన్ని సవాల్ చేస్తూ.. పార్టీ ఆత్మను కోల్పోయిందని విమర్శిస్తూ కవిత వేసిన ఈ అడుగు.. భారత రాష్ట్ర సమితి నేతల్లో స్తబ్దతకు ప్రధాన కారణం అయ్యింది.

**సొంత కుటుంబం నుంచి తిరుగుబాటు..**

సొంత కుటుంబం నుంచి తిరుగుబాటు రావడం కెసిఆర్ పార్టీకి గొప్ప లోటు. ప్రత్యర్థులు ఒకవైపు.. సొంత కుటుంబం మరోవైపు అన్నట్టు ఎదురు తిరగడంతో గులాబీ పార్టీ పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయింది. అందుకే ఈసారి ఆవిర్భావ వేడుకలు కళ



తప్పాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా జండా పండుగను నిర్వహించాలని పిలుపు ఇచ్చారు. కానీ పార్టీలో మునుపటి ఊపు కనిపించని. కెసిఆర్ స్వయంగా రంగంలోకి దిగి దిశా నిర్దేశం చేస్తే తప్ప పార్టీ గాడిలో పడదని క్యాడర్ గట్టిగానే నమ్ముతోంది. ముఖ్యంగా కవిత పార్టీ వెంట చాలామంది నేతలు వెళ్లిపోతారన్న ప్రచారం ఉంది. పార్టీ పేరు మార్పు వల్ల తెలంగాణ అనే సెంటిమెంట్ దూరమైందని భావిస్తోంది క్యాడర్. ఇప్పుడు అదే సెంటిమెంట్ తో కవిత ముందుకు రావడం వల్ల అయోమయంలో పడిపోయింది గులాబీ పార్టీ.

**క్యాడర్ అతిపెద్ద సవాల్..**

ప్రస్తుతం గులాబీ పార్టీకి క్యాడర్ ను కాపాడుకోవడం అతిపెద్ద సవాల్. ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఆ పార్టీ బలహీనపడుతోంది. ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక సవాల్ గా తీసుకొని పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపాల్సింది పోయి.. ఆ చేతనంగా ఉండి పోవడం మాత్రం ఎంతవరకు శ్రేయస్కరం కాదు. కేటీఆర్ నాయకత్వం పై సొంత పార్టీలోనే అంతర్గత చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు కవిత పార్టీ కచ్చితంగా గండి కొట్టనుంది. పాతిక సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్న తరుణంలో గులాబీ పార్టీకి మాత్రం ఇది గడ్డు కాలం. మరి ముమ్ముందు భారత రాష్ట్ర సమితి తన సవాళ్లను ఎలా అధిగమిస్తుందో చూడాలి.

# సమూల ప్రక్షాళన!

వచ్చే ఎన్నికలు పార్టీకి జీవన్మరణ సమస్యలాంటివి కావడంతో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**పనిచేసే నాయకులకు పెద్దపీట..**

ప్రధానంగా బిజెపితో పొత్తు అనే ప్రచారం పతాక స్థాయికి చేరుతోంది. ఇంకోవైపు పార్టీలో కేటీఆర్ వ్యవహార శైలి పై చర్చ జరుగుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో కేసీఆర్ రాష్ట్రంతో పాటు జిల్లాల కార్యవర్గాలన్నింటినీ రద్దు చేయడం మాత్రం చూస్తుంటే కఠిన నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. పార్టీలో కొత్త రక్తం ఎక్కించే లక్ష్యంతోనే ఈ భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టినట్లు అర్థం అవుతోంది. పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే యువతను, కష్టపడే నాయకులకు కొత్త కమిటీల్లో ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గాల వారీగా పార్టీ బలాబలాలు, నేతల పనితీరుపై ఇప్పటికే అందిన నివేదికల ఆధారంగా మార్పులు చేయనున్నారు. పదవుల్లో ఉండి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వారిని పక్కన పెట్టనున్నారు. పార్టీ కోసం పనిచేసే నిలబడే వారికి ఇకనుంచి పెద్ద పీట వేయనున్నారు.

**కవిత పార్టీ వైపు వెళ్లకుండా కట్టడి..**

ఒక విధంగా చెప్పాలంటే కెసిఆర్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు అని అర్థం అవుతుంది. పార్టీ నుంచి కొంతమంది కవిత పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు అనుమానాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే అన్ని జిల్లాలకు నూతన కమిటీలను ప్రకటించడంతో పాటు రాష్ట్రస్థాయిలో కీలక మార్పులు చేపట్టనున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా, అనుబంధ విభాగాల్లో చురుగ్గా ఉండే వారికి కీలక బాధ్యతలు కట్టబెట్టనున్నారు. ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాటం చేసే సైన్యాన్ని తయారు చేయడమే ఈ ప్రక్షాళన వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. అయితే నేరుగా కేసీఆర్ ఈసారి రంగంలోకి దిగడం మాత్రం ఆ పార్టీ శ్రేణులకు ఊరటనిస్తోంది. పార్టీ పూర్వ వైభవం దిశగా అధినేత అడుగులు వేసేసరికి పార్టీ శ్రేణులు కూడా ఆహ్వానిస్తున్నాయి. ఇకనుంచి ప్రజాక్షేత్రంలో నిత్యం కెసిఆర్ ఉండేలా ప్రణాళికలు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

# మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు

ఉచితంగా వీటిని పంపిణీ చేయనున్నారు. ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వం త్వరలోనే మహిళల నుంచి దరఖాస్తులను ఆహ్వానించనుంది. అనంతరం అర్హులైన వారిని గుర్తించి కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు మహిళల్లో స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కుట్టు మిషన్ల పంపిణీతో పాటు ఆసక్తి కలిగిన బీసీ మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ కూడా ఇప్పించనున్నారు. జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో లబ్ధిదారుల ఎంపిక జరగనుంది. కుట్టు మిషన్లు పంపిణీ చేయడమే కాకుండా మహిళలకు అవసరమైన ఇతర వనరులను కూడా సమకూర్చనున్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. కుట్టు మిషన్లు పొందిన మహిళలకు డిజైనింగ్, ఇతర పనుల్లో శిక్షణ ఇవ్వనున్నారు.బీసీ సంక్షేమ శాఖ ఈ పథకాన్ని కేవలం కుట్టు మిషన్ల పంపిణీగా మాత్రమే చూడటం లేదని పొన్నం పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచడానికి భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వివిధ వృత్తుల్లో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కుట్టు మిషన్లు పొందిన మహిళలకు అవసరమైతే ఆధునిక డిజైనింగ్, కుట్టు పనిలో ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా శాఖా పరంగా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. కాగా, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల నిరుపేద, బలహీన వర్గాల మహిళలకు ఒక భరోసా లభించినట్లయింది.

# అజ్జూ బాయ్ సేఫ్!

ప్రత్యర్థి క్రీడాకారులను ముప్పు తిప్పల పెట్టిన గొప్ప క్రీడాకారుడు. రాజకీయాల్లోకి వచ్చి తనదైన ముద్ర చాటుతున్నారు. పొలిటికల్ పిచ్ పై ఆయన ఆడిన గేమ్ ఇప్పుడు అందర్నీ ఆశ్చర్యపరిచింది. అప్పట్లో టీమ్ ఇండియా ఓటమి అంచునవుంటే.. బ్యాట్ పట్టుకొని ఎలాంటి విజయాన్ని అందించారో.. ఇప్పుడు తన మంత్రి పదవి విషయంలోనూ అలానే ఆఖరి బంతిలో.. ఎమ్మెల్సీ పదవిని పట్టి.. తన మంత్రి పదవిని పదిల పరుచుకున్నారు.

**ఆరు నెలల కిందట మంత్రి పదవి..**

ఆరు నెలల కిందట జూబ్లీహిల్స్ బైపోల్ జరిగిన సంగతి తెలిసిందే. భారత రాష్ట్ర సమితి సిట్టింగ్ ఎమ్మెల్యే అకాల మరణంతో బైపోల్ అనివార్యంగా మారింది. అధికార పార్టీగా కాంగ్రెస్ గెలవడం అక్కడ కీలకం. సీఎం రేవంత్ రెడ్డికి ఈ బై పోల్ ప్రతిష్టాత్మకంగా మారింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముస్లిం ఓటు బ్యాంకు కీలకం. దీంతో ఆ వర్గాన్ని ఆకట్టుకునేందుకుగాను మహమ్మద్ అజారుద్దీన్ ను తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు రేవంత్. అజారుద్దీన్ ఏ చట్టసభల్లో కూడా సభ్యుడు కాదు. అందుకే ఆయనను మంత్రిని చేసిన రేవంత్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవికి సిఫార్సు చేశారు. కానీ అప్పటికే గత గవర్నర్ ఉండే సమయంలోనే ఫైల్ వెళ్లగా పక్కన పెట్టారు. కొత్త గవర్నర్ వచ్చిన తరువాత ఈ ఫైల్ విషయంలో సందిగ్ధత కొనసాగింది. కానీ రేవంత్ తన ఢిల్లీ పరపతి ఉపయోగించి.. మూడు రోజులు గడువు ఉండగానే అజారుద్దీన్ ను ఎమ్మెల్సీ చేయగలిగారు. మైనారిటీ శాఖ మంత్రిగా ఆయనను కొనసాగించగలిగారు.

**అరుదైన చాన్స్..**

ఒక విధంగా చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీలో పదవి దక్కడమే కష్టం. గత ఎన్నికల్లో టికెట్ కోసం చివరి వరకు ప్రయత్నం చేశారు అజారుద్దీన్. అయితే ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల రూపంలో అరుదైన అవకాశం అజారుద్దీన్ కు దక్కింది. అయితే దానిని శాశ్వతం చేసుకోవడం ఆయనకు పెను సవాల్ గా మారింది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఆయనకు అదృష్టం కలిసి వచ్చింది సీఎం రేవంత్ రెడ్డి రూపంలో. అజారుద్దీన్ ను మంత్రిగా కొనసాగించకపోతే.. తనకు ఇబ్బందులు వస్తాయని సీఎం రేవంత్ కు తెలుసు. అందుకే పట్టు వదలని విక్రమార్కుడిగా ప్రయత్నించారు. కొత్త గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ను ఒప్పించ గలిగారు. ఒక్క మాటలో చెప్పాలంటే లాస్ట్ బాల్ కు సిక్సర్ కొట్టి టీమ్ ఇండియాకు చిరస్మరణీయమైన విజయం అందించినట్టే.. మరో మూడు రోజులు గడువు ఉండగా ఎమ్మెల్సీ పదవికి ప్రమాణ స్వీకారం చేసి.. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ధీమాను సజీవంగా ఉంచగలిగారు. ఆయనతో పాటు ప్రొఫెసర్ కోదండరాం సైతం ఎమ్మెల్సీ అయ్యారు.



# ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీధర్‌బాబు, వివేక్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డితోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మీడియాతో మాట్లాడుతూ వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని, చాలా రోజుల తర్వాత ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశానని, ప్రజల గళాన్ని వినిపించేందుకు ఈ పదవిని ఒక వేదికగా ఉపయోగించుకుంటానని తెలిపారు. తనకు మంత్రి పదవిపై ఎలాంటి ఆశ లేదని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సంక్షేమం, నిరుద్యోగ సమస్య, కార్మికుల హక్కులు, ఆదివాసీల హక్కుల కోసం పని చేస్తానని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు సాగుతానని తెలిపారు. సీఎం రేవంతరెడ్డి, గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేకు కృతజ్ఞతలు తెలిపారు.

# గులాబీ పార్టీకి షాక్!

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ప్రొఫెసర్ కోదండరాం కు ఎట్టకేలకు ఎమ్మెల్సీ పదవి వరించింది. గతంలో ఆయన ఎమ్మెల్సీగా వ్యవహరించారు. ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది నెలలకి ఆయన పదవి నుంచి దూరం కావాల్సి వచ్చింది. కానీ ఎట్టి పరిస్థితుల్లో ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాల్సిందే నన్న పట్టుదలతో సీఎం రేవంత్ గట్టిగానే పావులు కదిపారు. గతంలో ఆయనను ఎమ్మెల్సీ కాకుండా అడ్డుకుంది గులాబీ పార్టీ. కానీ ఈసారి అన్ని చిక్కుముడులను అధిగమించి.. ఎమ్మెల్సీ పదవి వరించింది. మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిపి ప్రొఫెసర్ కోదండరాం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.

**తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితులు...**

ప్రొఫెసర్ కోదండరాం.. తెలుగు రాష్ట్రాల్లో ఈ పేరు తెలియని వారు ఉండరు. ఆయన అసలు పేరు ముద్దసాని కోదండరామిరెడ్డి. కానీ తెలుగు ప్రజానీకానికి మాత్రం ప్రొఫెసర్ కోదండరాం గా సుపరిచితులు. విద్యావేత్తతో పాటు ప్రొఫెసర్. రాజకీయ నాయకుడు కూడా. వృత్తిరీత్యా ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్రం ఆచార్యుడిగా పనిచేశారు. కోదండరాం తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఏర్పడిన జాయింట్ యాక్షన్ కమిటీకి అధ్యక్షులు. తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కూడా.

**ఉద్యమంలో క్రియాశీలక పాత్ర..**


తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ కోదండరాం పాత్ర ఎనలేనిది. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. 2004లో తెలంగాణ విద్యావంతుల వేదికను ఏర్పాటు చేశారు. దీనికి ఆయనే అధ్యక్షుడిగా ఉండేవారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 2009 డిసెంబర్ 24న తెలంగాణ రాజకీయ జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేశారు. దానికి ప్రొఫెసర్ కోదండరామును అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో కేసీఆర్కు ఎనలేని సహకారం అందించారు ప్రొఫెసర్ కోదండరాం. కానీ తెలంగాణ ఏర్పాటు జరిగిన తరువాత ఆయనను కేసీఆర్ దూరం పెట్టారు. అందుకే తెలంగాణ రాష్ట్ర సమితితో విభేదించి కొత్తగా తెలంగాణ జన సమితి పేరుతో ప్రాంతీయ పార్టీని ఏర్పాటు చేశారు కోదండరాం.

**ఎమ్మెల్సీగా సిఫారసు..**

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారు ప్రొఫెసర్ కోదండరాం. అందుకే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జనవరి 25న తెలంగాణ శాసనమండలికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా సిఫార్సు చేసి ఎన్నుకున్నారు. కానీ దానిని సవాల్ చేస్తూ గులాబీ పార్టీ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ప్రమాణ స్వీకారం చేయించవద్దని ఉత్తర్వులు జారీ చేసింది కోర్టు. అటు తరువాత మరోసారి ఎమ్మెల్సీగా నామినేటెడ్ చేస్తూ అదే ఏడాది ఆగస్టులో ఆయనతో ప్రమాణస్వీకారం జరిపించారు. కానీ 2025 ఆగస్టు 13న సుప్రీంకోర్టు ఆయన నియామకాన్ని రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే గవర్నర్ కోటాలో మరోసారి కోదండరాం పేరును ఎమ్మెల్సీగా సిఫార్సు చేస్తూ 2025 ఆగస్టు 30న తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించింది. అప్పటినుంచి ఆ ఫైల్ పెండింగ్లో ఉండగా.. తాజాగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో కోదండరాం ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేశారు. ఒక విధంగా ఇది గులాబీ పార్టీకి షాక్.

# చమురు పైపులైన్లు పేలిపోతాయ్

(మొదటి పేజీ తరువాయి)



ఇరాన్ కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. మూడు రోజుల్లోగా ఇరాన్ చర్చలకు వచ్చి తమతో ఒప్పందం చేసుకోకపోతే ఆ దేశంలోని చమురు పైప్‌లైన్లు పేలిపోతాయని ప్రకటించారు. ఇరాన్ కు ఇంకా మూడురోజులే సమయం ఉందని, తాము ఆ దేశ పోర్టులను దిగ్బంధించి చమురు వాణిజ్యాన్ని ఆపేశామని చెప్పారు. దీంతో ఇరాన్ చమురు కేంద్రాలు, పైప్‌లైన్లు ఇప్పుడు చమురుతో పూర్తిగా నిండాయని, వాటిల్లోకి ఇంకా చమురు చేరితే పైప్‌లైన్లు లోపలి నుంచి పేలిపోతాయని అన్నారు. ఆ తర్వాత ఇరాన్ తన సొంత శక్తితో వాటిని పునర్నిర్మించలేదని చెప్పారు. ఈ పరిస్థితి రాకముందే ఇరాన్ చర్చలకు రావాలని సూచించారు. అయితే ట్రంప్ ప్రకటనపై ఇరాన్ ఘాటుగా బదులిచ్చింది. అమెరికా ఇలాగే దిగ్బంధనాన్ని కొనసాగించి తమ చమురు పైప్‌లైన్లు పేలిపోయేలా చేస్తే.. తాము ఆ దేశానికి మిత్రులైన గల్ఫ్‌దేశాల్లోని చమురు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటామని ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్ సాహెబ్ ఇస్ఫహానీ హెచ్చరించారు. తమది ఒకటి పేలితే.. ఆ దేశాల్లో నాలుగు చొప్పున పేలిపోతాయని ప్రకటించారు. ముందుగా తమ పోర్టుల దిగ్బంధనాన్ని ఉపసంహరించుకోవాలని, యుద్ధాన్ని వెంటనే ఆపాలని, మళ్లీ దాడులు చేయబోమని హామీ ఇవ్వాలని కోరింది. ఈ మూడు డిమాండ్లకు అమెరికా ఒప్పుకుంటే తమ అణు కార్యక్రమంపై చర్చలకు ఒప్పుకొంటామని ఇరాన్ ప్రతిపాదించింది. అయితే, ఇందుకు అమెరికా ఎంతమేరకు అంగీకరస్తుందన్నది ప్రశ్నార్థకంగా మారింది.

# బెంగాల్ లో బీజేపీ సర్కారే

అధికార తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో సిండికేట్ రాజ్, రాజకీయ హింస, ఆర్థిక పతనానికి ఆ పార్టీ నాయకత్వం వహిస్తోందని ఆరోపించారు. 'రాష్ట్రంలో ప్రజల మనోభావాలను చూశాక మే 4న బీజేపీ ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి తాను రావడం ఖాయమని అర్థమైందన్నారు. దక్షిణ బెంగాల్ జిల్లాల్లో కీలకంగా ఉన్న మతువా వర్గానికి చెందిన వారికి తప్పనిసరిగా పౌరసత్వం, ఇతర వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాగా తన ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంగా ప్రధాని పశ్చిమ బెంగాల్ ప్రజలను ఉద్దేశించి 'ఎక్స్'లో భావోద్వేగ లేఖ రాశారు. వారి ప్రేమ, ఆశీర్వాదాలు తనలో నూతన శక్తిని నింపాయని పేర్కొన్నారు. వారందరు బెంగాల్ అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్నట్లు గుర్తించానని తెలిపారు. మార్పునకు ఇదే సమయమని, రావాల్సింది బీజేపీనేనని గుర్తుచేశారు. బెంగాల్ ఎదుర్కొనే ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాగా బెహాలలో సోమవారం రోడ్‌షో నిర్వహించిన కేంద్ర హోం మంత్రి అమితషా అనంతరం మాట్లాడుతూ... టీఎంసీ గూండాలకు భయపడకుండా ఈ నెల 29న నిశ్చింతగా ఓటేయండని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం పశ్చిమ బెంగాల్లో విస్తృత భద్రత కల్పించిందని... అలాగే కేంద్ర బలగాలు ఎన్నికలు ముగిశాక మరో వారం రోజులపాటు రాష్ట్రంలోనే ఉంటాయని చెప్పారు. అనంతరం హూగ్లీ జిల్లాలోని చందన్‌నగర్‌లో భారీ సంఖ్యలో జనం పాల్గొన్న రోడ్‌షోలో అమిత షా పాల్గొన్నారు. అధికారంలోకి వస్తే చొరబాటుదారుల్ని రాష్ట్రం నుంచి తరిమేస్తామని హామీ ఇచ్చారు. కాగా పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ దక్షిణ కోల్‌కతాలో సోమవారం మధ్యాహ్నం రోడ్‌షో నిర్వహించారు. కాగా మమత భవానీపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుండగా.. 2021 ఎన్నికల్లో నందిగ్రామ్‌లో ఆమెను ఓడించిన సువేందు అధికారిని బీజేపీ ఈసారి భవానీపూర్‌లో పోటీకి దింపింది. కాగా, అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సోమవారంతో ముగిసింది. ఈ నెల 29న 142 నియోజకవర్గాలకు ఈ ఎన్నికలు జరుగనున్నాయి.




# క్యాబినెట్లోకి ఆ ముగ్గురు

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో.. క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ ఖాయమన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో ఉంది.

**కోదండరాంకు విద్యాశాఖ..**

గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేశారు ప్రొఫెసర్ కోదండరాం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు కోదండరాం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మంత్రివర్గంలోకి తీసుకుంటామని అప్పట్లోనే ఆయనకు హామీ ఇచ్చారు. కానీ ఆయన ఎమ్మెల్సీ పదవి విషయంలో సాంకేతిక పరమైన సమస్యలు ఎదురయ్యాయి. ఇప్పుడు ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంతో మంత్రివర్గంలోకి తీసుకొని విద్యాశాఖను అప్పగిస్తారని ప్రచారం సాగుతోంది. ప్రొఫెసర్ గా విశేషమైన అనుభవం ఆయనకు ఉంది. అందుకే ఆయన సేవలను విద్యాశాఖ బలోపేతానికి వాడుకుంటారని తెలుస్తోంది. ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా గులాబీ పార్టీకి సైతం షాక్ ఇవ్వాలని రేవంత్ నిర్ణయించుకున్నట్లు ప్రచారం నడుస్తోంది.

**రాములమ్మ సినీ గ్లామర్..**



మరోవైపు ఎమ్మెల్సీ విజయశాంతికి సైతం మంత్రి పదవి ఇస్తారని తెలుస్తోంది. మంత్రి పదవి హామీ తోనే ఆమె బిజెపి నుంచి కాంగ్రెస్లో చేరారు. ఆమెకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా కేసీఆర్ పై బలమైన వాయిస్ ప్రయోగం చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యమ నేపథ్యంలో విజయశాంతికి తెలంగాణ సమాజంలో మంచి పేరు ఉంది. ఆమెకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా మంచి సంకేతాలు పంపాలని రేవంత్ భావిస్తున్నారట. ఆమెకు ఉన్న సినీ గ్లామర్ను వచ్చే ఎన్నికల్లో వినియోగించుకోవాలని చూస్తున్నారట.

**పొన్నం ప్రభాకర్ కు అధ్యక్ష బాధ్యతలు..**

మరోవైపు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సైతం మంత్రివర్గంలోకి వస్తారని ప్రచారం నడుస్తోంది. కొద్ది రోజుల కిందటే ఆయన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. బీసీ వర్గానికి చెందిన ఆయనను మంత్రివర్గంలోకి తీసుకొని డిప్యూటీ సీఎం హోదా కట్టబెడతారని తెలుస్తోంది. ఇప్పటికే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మల్లు భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం హోదా ఇచ్చారు. ఇప్పుడు బీసీ కోటాలో మహేష్ గౌడ్కు డిప్యూటీ సీఎం హోదా ఇస్తారని తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ అధ్యక్ష పదవి మరో బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్కు అప్పగిస్తారని సమాచారం. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తరువాత దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# అవినీతిలో ఇద్దరూ ఇద్దరే

### మరోమారు మమత, మోడీలపై రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి అయితేనే ఉద్యోగం వస్తుందని, సామాన్యులకు ఎదురుచూపులే మిగులుతున్నాయని అన్నారు. అవినీతిలో ప్రధానమంత్రి మోదీకి దీదీ ఏమాత్రం తక్కువ కాదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ విమర్శించారు. బీజేపీ, టీఎంసీ అవినీతే వల్లే పశ్చిమబెంగాల్ అతలాకుతలమైందని, రాష్ట్ర యువత నిరాశానిస్పృహల్లో ఉన్నారని, మహిళలకు భద్రత లేదని, ఆ కారణంగానే ప్రజలు మార్పును కోరుకుంటున్నారని రాహుల్ చెప్పారు. 'టీఎంసీ అవినీతి గురించి బెంగాల్ ప్రజలందరికీ తెలుసు. ప్రధానమంత్రి మోదీ, ఆర్ఎస్ఎస్, బీజేపీ ఎప్పుడూ దీదీ జోలికి వెళ్లలేదు. ఎందుకంటే అసలైన పోరాటం టీఎంసీతో కాదనే విషయం వాళ్లకు బాగా తెలుసు. బీజేపీతో పోరాటం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ మాత్రమే. బీజేపీ ఓట్ల చోరీ చేస్తుంది. ఓట్ల చోరీతోనే మహారాష్ట్ర, హర్యానాలో వాళ్లు గెలిచారు' అని రాహుల్ ఆరోపించారు. జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ పాత్ర చాలా కీలకమని, బీజేపీని ఓడించ గలిగే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడే పార్టీ అని, బీజేపీతో ఎట్టిపరిస్థితుల్లోనూ తాము రాజీపడే ప్రసక్తే లేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ ప్రజలను ఏకం చేసేందుకు భారత్ జోడో యాత్ర నిర్వహించిందని, ప్రధానమంత్రి మాత్రం దేశాన్ని విడగొట్టేందుకు నిరంతరం యాత్రలు సాగిస్తుంటారని విమర్శించారు. 56 అంగుళాలు ఛాతీ ఉందని చెప్పుకునే ప్రధానమంత్రి అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇతర యూఎస్ నేతల ముందుకు తలవంచుతారని విమర్శించారు. సుభాష్ చంద్రబోస్, మహాత్మాగాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ ఎన్నడూ ఎవరికీ తలవంచలేదని, దేశం కోసం ప్రాణత్యాగాలు చేసి, ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గిన ఎందరో నేతలు ఎవరి ముందు తలవంచలేదని, వారే నిజమైన దేశభక్తులని కొనియాడారు.

# మరో ఆయిల్ టాంకర్పై ఇరాన్ దాడి

### మంత్రి మన్దీప్ సింగ్ రణ్ధావా వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): ఒమన్ తీరానికి సమీపంలో మరో ఆయిల్ ట్యాంకర్ను ఇరాన్ దళాలు టార్గెట్ చేశాయి. ఈ విషయాన్ని కేంద్రం వెల్లడించింది. షినాస్ పోర్టు సరిహద్దుకు సమీపంలో టోగో దేశ జెండా కలిగిన నౌక ఎమ్టీ సిరోన్పై ఏప్రిల్ 25న ఈ దాడి జరిగిందని తెలిపింది. ఇరాన్ టార్గెట్ చేసిన నౌకలో భారత సిబ్బంది కూడా ఉన్నారని కేంద్ర ఓడరేవులు, నౌకారవాణా, జలమార్గాల శాఖ మంత్రి మన్దీప్ సింగ్ రణ్ధావా తెలిపారు. ఇతర నౌకలతో పాటూ వెళుతున్న ఎమ్టీ సిరోన్ నౌకను ఇరాన్ కోస్ట్ గార్డు దళాలు అడ్డగించి హెచ్చరికగా కాల్పులు జరిపాయని చెప్పారు. అయితే, నౌకలో భారతీయ సిబ్బంది అంతా సేఫ్గా ఉన్నారని అన్నారు. విదేశాంగ శాఖతో పాటూ ఇతర వర్గాల సమన్వయంతో అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని చెప్పారు. భారత నావికుల భద్రతకు కట్టుబడి ఉన్నామని చెప్పారు.

# ముంబైలో విషాద ఘటన

### ఫుడ్ పాయిజనింగ్తో కుటుంబలో నలుగురు మృత్యువాత

ముంబై,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): మహారాష్ట్రలోని ఓ కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బంధువులతో కలిసి బిర్యానీ, పుచ్చకాయ తిని కొన్ని గంటల్లోనే తీవ్ర అస్వస్థతకు గురై.. 12 గంటల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృత్యువాత పడ్డారు. వీరిలో 13 ఏళ్ల బాలిక కూడా ఉంది. ఫుడ్ పాయిజనింగ్ జరగడంతో వీరు మరణించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముంబయి లోని పైధోనీలో అబ్దుల్లా అబ్దుల్ కాదర్ (40) మొబైల్ దుకాణం నిర్వహిస్తున్నారు. అతడి భార్య నస్రీన్ (35). ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. శనివారం రాత్రి బంధువులు నిర్వహించిన విందులో అబ్దుల్లా కుటుంబం పాల్గొనింది. అక్కడ బిర్యానీని ఆరగించారు. అనంతరం ఇంటికి చేరుకున్నాక అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో పుచ్చకాయ తిన్నారు. ఆదివారం ఉదయం 5 గంటల సమయంలో ఆ కుటుంబంలోని అందరికీ వాంతులు, విరేచనాలు మొదలయ్యాయి. వెంటనే అబ్దుల్లా స్థానికంగా ఉన్న డాక్టర్ని పిలిచారు. కానీ అప్పటికే వారి పరిస్థితి విషమంగా మారింది. దీంతో  కుటుంబాన్ని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం చికిత్స పొందుతూ ఉదయం 10 గంటల సమయంలో నలుగురూ మృతిచెందారు. దీంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. ఫుడ్ పాయిజనింగ్ కారణం అయ్యుండొచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.

# తెలంగాణలో ఇంధన కొరత లేదు

### కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

### పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో ఇంధన కొరత లేదని పౌరసరఫరాల శాఖ స్పష్టం చేసింది. రాష్ట్రంలో తగినన్ని ఇంధన నిల్వలున్నాయని వెల్లడించింది. వదంతులను పట్టించుకోవద్దని పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర విజ్ఞప్తి చేశారు. అన్ని జిల్లాల్లో క్షేత్రస్థాయి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. కృత్రిమ కొరత సృష్టి.. ఇంధనం నిల్వ చేయడం నేరమని హెచ్చరించారు. మిడిల్ ఈస్ట్ లో టెన్షన్స్ కారణంగా క్రూడ్ ఆయిల్ కొరత కారణంగా దేశ వ్యాప్తంగా ఇంధన సమస్యలు తలెత్తిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి పెట్రోల్ కొరత భయాలు పెరుగుతున్నాయి. పెట్రోల్ బంకుల్లో డీజిల్ కొరత.. నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు పెట్టడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర కీలక ప్రకటన చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో డిమాండ్ కు తగ్గ సప్లై ఉందన్నారు. వాహనదారులు భయాందోళనకు గురి కావొద్దని కోరారు. పలు కారణాలతో కొన్ని పెట్రోల్ బంక్ లు మూసివేసినా? సమస్య పరిష్కారం కాగానే బంక్ లు ఓపెన్ చేస్తారని సివిల్ సప్లై కమిషనర్ తెలిపారు. పక్క రాష్ట్రాల్లో కొరత కారణంగా సమీప జిల్లాల్లోని బంకులకు వాహనదారులు భారీగా క్యూ కడుతున్నారు.

# త్వరలోనే తెలంగాణలో సర్ ప్రక్రియ

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పక్రియను భారత ఎన్నికల సంఘం నిర్వహించనున్నదని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ను భారత ఎన్నికల సంఘం త్వరలో విడుదల చేయనుంది. చట్టం ప్రకారం ఓటర్ల జాబితాను సవరించడానికి భారత ఎన్నికల సంఘానికి అధికారాలు ఉన్నాయి. ఓటర్ల జాబితా సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఎన్నికకు ముందు లేదా అవసరాన్ని బట్టి సవరణ చేయాలని కమిషన్ ఆదేశిస్తుంది. ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో తరచూ జరిగే వలసల వల్ల ఓటర్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేరు నమోదు చేసుకోవడం, మరణించిన ఓటర్ల పేర్లు తొలగించకపోవడం వల్ల  పలు సమస్యలు ఏర్పడ్డాయన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ఈ ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియను భారత ఎన్నికల సంఘం చేపట్టిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఓటర్ల జాబితాలో నమోదైన ఓటర్ల వివరాలను 2002లో జరిగిన చివరి సవరణద్వారా  ఉన్న వారి పేర్లు లేదా వారి బంధువుల పేర్లతో సరిపోల్చే పక్రియను నిర్వహిస్తున్నారు. ఈ వివరాలను ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారంలో నమోదు చేయాలి. ఓటర్లు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్సైట్ ఎంపిక ద్వారా తెలుసుకోవచ్చు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన

**తీవ్ర సంక్షోభంలో రాష్ట్ర వ్యవసాయ రంగం**

**రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు అధ్వాన్నం**

**పంట కొనుగోళ్ల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి**

**ప్రజా సమస్యలపై ఇక నుంచి ఉధృతంగా పోరాటం**

**మీడియా సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వీటిపై రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించామని తెలిపారు. ప్రతి ప్రజా సమస్యను ఐడెంటిఫై చేస్తామని పేర్కొన్నారు. త్వరలోనే కేసీఆర్ అధ్యక్షతన మరో సమావేశం ఉంటుందని వెల్లడించారు. ప్రజా సమస్యలపై ఇక నుంచి ఉధృతంగా పోరాడాలని నిర్ణయించుకున్నామని చెప్పారు.కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్లో జరిగిన రాష్ట్ర కార్యకవర్గ సమావేశంలో కీలక తీర్మానాలు చేశామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అన్నివర్గాలకు ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం చేశామని పేర్కొన్నారు. అరాచక కాంగ్రెస్ పాలనకు సంబంధించి భేటీలో నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. తెలంగాణలో సబ్బండ వర్గాలు, సకల జనులకు ధన్యవాదాలు చెబుతూ తీర్మానం చేశామని అన్నారు. సమావేశం సందర్భంగా కీలక విషయాలను చర్చించామని తెలిపారు. కేసీఆర్ పార్టీ ఏర్పాటుకు దారి తీసిన పరిస్థితులు వివరించారని పేర్కొన్నారు. రైతుబంధు తీసుకొచ్చి రైతులను ఆదుకోవడాన్ని ఐరాస ప్రశంసించిందని చెప్పారు.  వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సరిగ్గా జరగడం లేదని తెలిపారు. ఏ ఆంక్షలు లేకుండా మక్క, జొన్న పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట కొనుగోళ్లు సరైన రీతిలో చేపట్టకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. పంట కొనుగోళ్లు త్వరగా చేసేలా ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడంపై సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్థాన్ విభజనతో పోలుస్తూ పార్లమెంటులో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించామని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో బీఆర్ఎస్ లేని లోటు స్పష్టంగా కనిపించిందని అన్నారు. తేజస్వి మాట్లాడిన సమయంలో సభలో ఒక్క బీఆర్ఎస్ ఎంపీ ఉన్నా అతనితో క్షమాపణలు చెప్పించి ఉండేవాళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీల నిష్క్రియాపరత్వంపై సమావేశంలో నిరసన వ్యక్తమైందని చెప్పారు. బీజేపీ ఉద్దేశపూర్వకంగానే మహిళా బిల్లుకు అడ్డుపుల్ల వేసిందని కేటీఆర్ విమర్శించారు. మహిళా బిల్లుకు మద్దతుగా ఆనాడే బీఆర్ఎస్ తీర్మానాలు చేసి పంపిందని చెప్పారు. మహిళా రిజర్వేషన్లపై కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేశామని తెలిపారు. సర్ పై కూడా కూలంకషంగా సమావేశంలో చర్చించామని కేటీఆర్ తెలిపారు. పశ్చిమ బెంగాల్లో 95 లక్షలు, బిహార్లో 65 లక్షల ఓట్లు తొలగించారని పేర్కొన్నారు. త్వరలోనే తెలంగాణలో కూడా సర్ మొదలు కాబోతుందని వెల్లడించారు. సర్ విషయంలో కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్ దిశానిర్దేశర చేశారని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో దొంగ ఓట్లు సృష్టించి గెలిచారని తెలిపారు. సర్ విషయంలో పార్టీ శ్రేణులు క్రియాశీలకంగా ఉండాలని కేసీఆర్ సూచించారని చెప్పారు. బూత్ లెవల్ టు స్టేట్ లెవల్ క్రియాశీలకంగా పనిచేయాలని తీర్మానం చేశామని తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీలపైనా సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర కమిటీ మినహా మిగతా అన్ని కమిటీలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. కొత్త కమిటీలను తొందరలోనే చేస్తామని చెప్పారు. స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో మెంబర్షిప్ కార్యక్రమం చేపడతామని అన్నారు. ఆన్లైన్, ఆఫ్లైన్ రెండు పద్ధతుల్లో సభ్యత్వ నమోదు చేస్తామని చెప్పారు. రాశి కంటే.. వాసి ముఖ్యమని కేటీఆర్ అన్నారు. క్వాలిటేటివ్గా మెంబర్షిప్ చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకత్వం తెలంగాణకు రక్షణ కవచంలా నిలబడాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ముఖ్య కార్యకర్తలకు, నాయకులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. దీనికి సంబంధించి త్వరలోనే షెడ్యూల్ వెల్లడిస్తామని అన్నారు.కవిత 'టీఆర్ఎస్' పేరుతో పెట్టిన కొత్త పార్టీపై కేటీఆర్ స్పందించారు. చాలా పార్టీలు వస్తుంటాయి.. పోతుంటాయని ఎద్దేవా చేశారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న పార్టీలు చాలా తక్కువ అని పేర్కొన్నారు. కొత్త పార్టీని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

## సచివాలయంలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నెదుట రాష్ట్ర సచివాలయంలో అగ్నిమాపక శాఖ, ఎస్.ఆర్.ఎఫ్ లు సంయుక్తంగా అగ్నిప్రమాదాల నివారణపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాయి. సచివాలయం లోని అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ అవగాహన కార్యక్రమంలో అగ్ని భద్రతా చర్యలపై అవగాహన తోపాటు  అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలపై అగ్ని భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.  ప్రాథమిక అగ్ని భద్రతా చర్యలు, ఎవాక్యుయేషన్ డ్రిల్స్ విధానం, అత్యవసర ప్రతిస్పందన విధానాల ప్రాముఖ్యతపై వివరంగా అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే మూలాలు, అగ్ని భద్రత, ,  రక్షణ చర్యలను లైవ్ డిమానిస్ట్రేషన్ ద్వారా  వివరించారు.ఈ సంద్రాభంగా అగ్నిమాపక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటనారాయణ, సచివాలయ చీఫ్ సెక్యూరిటీ అధికారి దేవీదాస్, .డీ.ఎఫ్.ఓ లు వెంకన్న, శ్రీనివాస్, ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా,  తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక శాఖ బృందాలచే ప్రత్యక్ష ప్రదర్శనలు (లైవ్ డెమోస్), మాక్ డ్రిల్లు నిర్వహించారు.



## ఎడిటోరియల్



**కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబంలో వచ్చిన ఆస్తి వివాదాలు రాజకీయాలకు ప్రభావం చూపడం భారతీయ రాజకీయాల్లో కొత్త విషయం కాదు. కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ ఏర్పాటు కుటుంబ విభేదాల ఫలితమా లేదా రాజకీయ వ్యూహమా అనేది స్పష్టత కావాలి. వ్యక్తిగత సమస్యలు రాజకీయ వేదికగా మారితే, అది ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకరం కాదనే విమర్శలు రావడం సహజం. పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలపై అప్పుడే స్పందించకుండా, తరువాత విమర్శించడం రాజకీయ నైతికతపై ప్రశ్నలు లేవనెత్తుతుంది. అదే సమయంలో, కాలక్రమేణా అభిప్రాయాలు మారవచ్చు అన్న వాదన కూడా ఉంది.**

# కుటుంబ ఆస్తి వివాదం కొత్త పార్టీ ఆవిర్భావం

కానీ ప్రజలు దీనిని నిజాయితీగా స్వీకరించాలంటే, స్పష్టమైన కారణాలు చెప్పాలి. కవితపై "వేల కోట్ల అవినీతి" వంటి ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఇవి రాజకీయ ఆరోపణలేనా లేక దర్యాప్తు ఆధారిత నిజాలా అన్నది కీలకం. ప్రజాస్వామ్యంలో ఆరోపణలు చేయడం సులభం, కానీ వాటిని నిరూపించడం ముఖ్యమైన బాధ్యత. లేదంటే అవి కేవలం రాజకీయ ప్రచారంగా మిగిలిపోతాయి.తెలంగాణ ఉద్యమం భావోద్వేగంతో కూడిన చరిత్ర. ఆ సమయంలో మాట్లాడని కవిత ఇప్పుడు ఆ విషయాన్ని ప్రస్తావించడం రాజకీయ లాభనష్టాల దృష్టితో చూసే అవకాశం ఉంది. అయితే, గతంలో మౌనం పాటించినందుకు ఇప్పటి వ్యాఖ్యలను పూర్తిగా నిరాకరించాలా లేదా అనేది ప్రజల నిర్ణయం.ఎంపీగా చేసిన పనులపై విమర్శలు రావడం సాధారణం. ప్రజలు ఓడగొట్టడం ప్రజాస్వామ్య తీర్పు. ఆ తర్వాత ఎమ్మెల్సీగా అవకాశం రావడం కుటుంబ ఆధారిత రాజకీయాలపై మళ్లీ చర్చ తెస్తుంది. ఇది భారతీయ రాజకీయాల్లో విస్తృతంగా ఉన్న ఒక సమస్య.

పార్టీ ప్రారంభం -- "సినిమా ప్రమోషన్" విమర్శ

కొత్త పార్టీ ప్రారంభోత్సవం భారీగా నిర్వహించడం ఈ రోజుల్లో సాధారణం. కానీ అది ప్రజా సమస్యలపై కేంద్రీకృతమైందా లేక కేవలం ప్రదర్శనకే పరిమితమైందా అన్నది ముఖ్యమైన ప్రశ్న. రూపం కంటే విషయం (ఎశీత్వత్) ప్రజలు ఎక్కువగా గమనిస్తారు.

తండ్రి--కూతురు మధ్య వచ్చిన విభేదాలు బహిరంగంగా రావడం రాజకీయంగా నెగటివ్ ఇమేజ్‌ను సృష్టిస్తుంది. కుటుంబ విభేదాలను ప్రజల ముందుకు తీసుకురావడం నాయకత్వ నైపుణ్యంపై ప్రభావం చూపుతుంది. ఇది వ్యక్తిగత విషయమా లేదా రాజకీయ వ్యూహమా అన్నది స్పష్టంగా ఉండాలి.కుటుంబ రాజకీయాలు పార్టీ భవిష్యత్తును ప్రభావితం చేసే అంశం. అంతర్గత విభేదాలు పెరిగితే పార్టీ బలహీనపడే ప్రమాదం ఉంది. అదే సమయంలో, పార్టీని వ్యక్తిగత వ్యవహారాల నుండి దూరంగా ఉంచగలిగితే అది పునరుద్ధరణకు దారి తీస్తుంది.

ఈ మొత్తం పరిణామాన్ని ఒక కోణంలో మాత్రమే చూడటం సరైంది కాదు.

1. ఒకవైపు కుటుంబ రాజకీయాలు,
2. మరోవైపు వ్యక్తిగత ఆశయాలు,
3. ఇంకా ప్రజల తీర్పు


ఈ మూడు అంశాల మధ్యే భవిష్యత్తు నిర్ణయించబడుతుంది. భారతదేశంలో రిజిస్టర్ పార్టీ లు 1000 కి పైన ఉండగా కన్ రిజిస్టర్ పార్టీలో రెండు వేల పైచిలుకు ఉంటాయి. కోటిలింగాల్లో బోడిలింగం ఒకటి అన్నట్టు కవిత పెట్టిన టిఆర్ఎస్ పార్టీ కూడా ఒకటిగానే మిగిలిపోతుంది. సార్వత్రిక ఎన్నికలకు ఇంకా మూడేళ్లు ఉన్న సమయంలో ఈమె తన పెట్టిన పార్టీ ఏ మేరకు ఏ స్టాండుతో ముందుకు వెళ్తుందో వేచి చూడాలి.ప్రజలు చివరికి చూసేది ఒక్కటే --- ఎవరైతే స్థిరమైన విధానాలు, నమ్మకమైన నాయకత్వం, స్పష్టమైన దిశ చూపుతారో వారినే ప్రజలు ఆదరిస్తారు.



మహేశ్వరం సతీష్
(సీనియర్ జర్నలిస్టు)
78158 45080

# డబ్బుతో సౌకర్యం కొనొచ్చు.. కానీ సంతోషాన్ని ఎలా?

**మానవ పరిణామ క్రమంలో నాగరికత శిఖరాలను తాకింది. అంగారకుడిపై అడుగుపెట్టాం, అరచేతిలో ప్రపంచాన్ని బంధించాం. కానీ, యుగాల నుండి తరతరాలుగా వెంటాడుతున్న ఒకే ఒక్క మౌలిక ప్రశ్న మాత్రం నేటికీ సమాధానం దొరకని చిక్కుముడిగానే మిగిలిపోయింది. అదే నిజమైన ఆనందం ఎక్కడ ఉంది? ఈ ప్రశ్న వేల ఏళ్ల క్రితం హిమాలయాల్లో తపస్సు చేసిన ఋషుల అంతరంగాన్ని మథించింది. నేడు ఏసీ గదుల్లో కూర్చుని కార్పొరేట్ కలల వెనుక పరిగెత్తే ఆధునిక మనిషినీ వేధిస్తూనే ఉంది. విచిత్రమేమిటంటే, బ్యాంక్ బ్యాలెన్స్ అంకెల్లో పెరుగుతున్నా, మనసులోని వెలితి మాత్రం తగ్గడం లేదు.**



కోట్ల రూపాయల సామ్రాజ్యాన్ని నిర్మించిన అధిపతి నిరాశలో మునిగిపోతుంటే, ఏ గ్యారంటీ లేని రేపటి గురించి ఆలోచించకుండా, మారుమూల పల్లెటూరి రచ్చబండపై కూర్చున్న ఆ ముసలాయన ముఖంలో ఆ శాంతిభరితమైన చిరునవ్వు ఎలా సాధ్యం? ఏ కరెన్సీ నోట్లు ఆ వెలుగును కొనగలవు? ఈ వైరుధ్యం మన ఆలోచనా ధోరణిని ఒక్కసారి కుదిపివేయాలి.మనం ఇవాళ ఒక ప్రదర్శనల యుగంలో జీవిస్తున్నాం. ఆనందాన్ని అనుభవించడం కంటే, ఎదుటివారికి చూపించడంలోనే ఎక్కువ కాలం గడిపేస్తున్నాం. సోషల్ మీడియాలో వేల సంఖ్యలో కురిసే లైకులు , ఖరీదైన విదేశీ పర్యటనలు, రంగులమయమైన ఫోటోలు, స్టేటస్ సింబల్‌గా మారిన విలాసవంతమైన భవంతులు ఇవే ఆనందానికి ప్రామాణికాలుగా సమాజం మనపై ముద్ర వేసింది.కానీ, ఒక్కసారి ఆ డిజిటల్ తెరను తొలగించి, ఆ రంగుల మేకప్‌ను చెరిపి చూస్తే ప్రతి నవ్వు వెనుక ఒక అగాధమైన నిశ్శబ్దం, ఆత్మీయత కరువైన ఒంటరితనం, అంతులేని అసంతృప్తి దాగి ఉన్నాయని అర్థమవుతుంది. అందుకే ఈ ప్రశ్న ఇప్పుడు మరింత తీవ్రంగా మన ముందు నిలబడింది అసలు ఆనందానికి అసలు సిసలు రూపం ఏది?మనశ్శాంతి అనేది షాపింగ్ మాల్స్‌లో దొరికే వస్తువు కాదు. అది కేవలం ప్రేమ, సేవ మరియు సత్యం అనే ఇంధనాలతో వెలిగే అంతరంగ జ్యోతి.మానవ మస్తిష్కం ఒక వింతైన యంత్రం. దీనికి కొత్తదనం పట్ల ఒక రకమైన వ్యామోహం ఉంటుంది. ఏదైనా కొత్త వస్తువు చేతికి రాగానే మనసు పులకించిపోతుంది. కానీ, ఆ ఉత్సాహం నీటి బుడగలాంటిది. సైన్స్ భాషలో దీన్ని "హెడోనిక్ అడాప్టేషన్" (నవసశీఅఱఎ ఘాఋజుభ్ఘఅశీఅ) అంటారు. అంటే, మనం పొందే సుఖాలకు మన మెదడు చాలా త్వరగా అలవాటుపడిపోతుంది.ఒక కొత్త కారు కొన్నప్పుడు ఉండే ఆ ఉద్వేగం, వారం తిరిగేసరికి సాధారణమైపోతుంది. పక్కవాడికి అంతకంటే పెద్ద కారు ఉంటే, మన ఆనందం కాస్తా అసూయగా మారిపోతుంది. భగవద్గీతలో కృష్ణపరమాత్మ చెప్పినట్లు ఇంద్రియ సుఖాలు మొదట అమృతంలా అనిపిస్తాయి, కానీ అవి చివరకు విషంగా పరిణమిస్తాయి. ఈ పోలికతో బతికే మనస్తత్వం ఉన్నంత కాలం, ఆనందం అనేది మనిషికి ఎప్పటికీ అందని ద్రాక్షే. పక్కవాడి దీపం కంటే నా దీపం కొంచెం ఎక్కువ వెలగాలనే తాపత్రయంలో, మన దీపం ఎప్పుడు ఆరిపోయిందో కూడా గమనించలేనంత అజ్ఞానంలో మునిగిపోతున్నాం. ప్రముఖ మనస్తత్వవేత్త మార్టిన్ సెలిగ్మన్ తన పాజిటివ్ సైకాలజీ పరిశోధనల్లో అద్భుతమైన సత్యాన్ని ఆవిష్కరించారు. నిజమైన ఆనందం అనేది బాహ్య వస్తువుల మీద కాకుండా, అయిదు మూల స్తంభాలపై నిలబడి ఉంటుందని ఆయన తేల్చారు.మనల్ని ప్రేమించే, మనం ప్రేమించే మనుషులు ఉండటం. చేస్తున్న పనిలో మనల్ని మనం మర్చిపోయే స్థితి.నిత్యం కృతజ్ఞతా భావంతో ఉండటం. చిన్నదైనా, పెద్దదైనా ఒక లక్ష్యాన్ని చేరుకున్న తృప్తి. నా జీవితం ఇతరులకు ఎలా ఉపయోగపడుతోంది అనే స్పృహ.ఇవేవీ మార్కెట్లో కొనుగోలు చేసేవి కావు. ఇవి మన అంతరంగంలో మనం పండించుకోవాల్సిన పంటలు. మన తెలుగు సంస్కృతిలో సంతోషమే సగం బలం అని ఊరికే అనలేదు. పదిమందికి మేలు జరగాలి, అందులో నా వంతు పాత్ర ఉండాలి అనే నిస్వార్థ భావనే గొప్ప ఆనందానికి మూలం. కవిత్వాన్ని ప్రేమించినా, కలం పట్టినా అది సమాజ హితం కోసమే అన్న గురజాడ లాంటి మహానుభావుల ఆలోచనలు మనకు ఈ పాఠాలనే నేర్పుతాయి.నేను ఒకసారి ఒక వృద్ధుడైన మాస్టారిని కలిశాను. రిటైర్ అయ్యాక ఆయన ఒక చిన్న రేకుల షెడ్డులో పేద పిల్లలకు ఉచితంగా పాఠాలు చెబుతున్నారు. ఆయన దగ్గర ఆస్తిపాస్తుల్లేవు, ధరించేది సాదాసీదా ఖద్దరు బట్టలు. కానీ ఆయన కళ్లలో ఉండే ఆ తేజస్సు చూస్తుంటే ఏ రాజభోగాలూ దానికి సరితూగవనిపించింది. సార్, మీకేం వస్తుంది దీనివల్ల? అని అడిగితే, ఆయన చిరునవ్వుతో ఏ రోజైనా ఒక పిల్లాడి కళ్లలో ఆ సబ్జెక్ట్ అర్థమైనప్పుడు మెరిసే మెరుపు ఉంటుంది చూశారు, అది నాకు కోటి రూపాయల లాభంతో సమానం అన్నారు. ఆ మాట విన్నాక నాకు అర్థమైంది ఆనందం తీసుకోవడంలో లేదు, ఇవ్వడంలో ఉందని. మదర్ థెరెసా నుంచి బాబా ఆమ్టే వరకు అందరూ నిరూపించింది ఇదే. సేవ చేయడం అనేది కేవలం పుణ్యం కోసం కాదు, అది మన మెదడును ఉత్తేజితం చేసే ప్రక్రియ. మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు మెదడులో ఆక్సిటోసిన్ అనే హార్మోన్ విడుదలవుతుంది. ఇది ఒత్తిడిని తగ్గించి, హృదయానికి హాయినిస్తుంది. అంటే, ప్రకృతి సిద్ధంగానే మనిషి ఇతరులకు సాయం చేసేలా రూపొందించబడ్డాడు. ఆ మార్గాన్ని విస్మరించి స్వార్థం వైపు వెళ్లడం వల్లే నేడు మానసిక ప్రశాంతత కరువవుతోంది.చెట్టు తన పండ్లను తాను ఆస్వాదించదు, నది తన నీటిని తాను తాగదు. ప్రకృతి ధర్మమే పరోపకారం అయినప్పుడు, మనిషి మాత్రం స్వార్థపు కుంపటిలో ఎందుకు రగిలిపోవాలి?చాలామంది ఆనందాన్ని గతం తవ్వకాల్లోనో, భవిష్యత్తు కోటల్లోనో వెతుకుతుంటారు. అప్పుడు అలా ఉంటే బాగుండేది అనే పశ్చాత్తాపం, లేదా రేపు ఏమవుతుందో అనే ఆందోళన ఈ రెండూ మన దగ్గర ఉన్న వర్తమానాన్ని చిత్తుకాగితంలా మార్చేస్తాయి. బౌద్ధ తత్వవేత్తలు చెప్పే మైండ్‌ఫుల్‌నెస్ (Mindfulness) అంటే మరేమిటో కాదు.ఇప్పుడు, ఇక్కడ, ఈ క్షణంలో జీవించడం.ఉదయాన్నే కిటికీ గుండా వచ్చే తొలి సూర్యకిరణం, వర్షం పడ్డాక వచ్చే మట్టి వాసన, అమ్మ చేసిన వేడి వేడి ఉప్మా, చిన్నపిల్లల అమాయకపు నవ్వు వీటిని మనస్ఫూర్తిగా ఆస్వాదించగలిగే వాడే ప్రపంచంలో ధనవంతుడు. వేమన యోగి చెప్పినట్లు, మనసు నిర్మలమైతేనే ప్రపంచం అందంగా కనిపిస్తుంది. రోజూ రాత్రి పడుకునే ముందు ఇవాళ నా జీవితంలో జరిగిన మూడు మంచి విషయాలు ఏవి? అని ప్రశ్నించుకుంటే, మనలో ఉండే కృతజ్ఞతా భావం పెరుగుతుంది. ఇది కేవలం మాట కాదు, పరిశోధనల ద్వారా నిరూపితమైన సత్యం.గుర్తుంచుకోండి, ఆనందం అనేది మనం చేరుకోవాల్సిన గమ్యస్థానం కాదు. అది మనం చేసే ప్రయాణంలో ధరించే దుస్తువు లాంటిది. మనల్ని మనం ఒక ప్రశ్న వేసుకోవాలి.నేను నిజంగా నాకు ఇష్టమైన పనులు చేస్తున్నానా? లేక సమాజం నన్ను చూసి మెచ్చుకోవాలని కొన్ని ముసుగులు వేసుకుని పరిగెడుతున్నానా? ఈ స్పష్టత వచ్చిన రోజున మీ ఆనందానికి అడ్డుకట్ట వేసే శక్తి ఏదీ ఉండదు.కుటుంబంతో కలిసి హాయిగా నవ్వుతూ గడిపే ఒక్క సాయంత్రం, కష్టాల్లో ఉన్న మిత్రుడికి అందించే ఓదార్పు, ఒక అపరిచితుడికి చేసే చిన్న సాయం ఇవే జీవితానికి పరిపూర్ణతను ఇస్తాయి. బంగారు పళ్లెంలో వడ్డించిన పంచభక్ష్య పరమాన్నాల కంటే, ప్రేమతో కలుపుకున్న ఆవకాయ అన్నం ఎక్కువ సంతృప్తిని ఇస్తుంది. ఎందుకంటే అందులో హృదయం ఉంటుంది.కాబట్టి, ఆనందం కోసం ఎక్కడో సుదూర తీరాలకు వెతకకండి. అది మీలోనే ఉంది. మీ సేవలో, మీ ప్రేమలో, మీ కృతజ్ఞతలో, మీ నిర్మలమైన చిరునవ్వులో అది నివసిస్తోంది. ఆ నిధిని మీరు గుర్తించిన రోజు మీ జీవితం ఒక అద్భుత కావ్యం అవుతుంది. ఆనందంగా ఉండటం అంటే అన్ని విజయాలు సాధించడం కాదు, ఉన్నదానిలో పరిపూర్ణతను వెతుక్కోవడం.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక మన గులాబీ జెండా

**అలుపెరగని పోరాటంతో రాష్ట్రాన్ని తెచ్చిన జెండా..మన గులాబీ జండా**

**అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన జెండా...మన గులాబీ జండా**

**మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్): 60 సంవత్సరాల కల సాకారానికై పుట్టింది మన జండా, పోరాట పటిమతో ఎందరో త్యాగల స్ఫూర్తి తో తెలంగాణ రాష్ట్రం సాధించిన ఈ గులాబీ జండా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్, ఇందిరమ్మ కాలనీ, లహరి గ్రీన్ పార్క్, సింహపురి కాలనీల లో జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని భౌరంపేట్ బి.ఆర్.ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర అపారమైనది, చారిత్రాత్మకమైనది అని అన్నారు. ఆయన 2001లో టీఆర్ఎస్ పార్టీని స్థాపించి, తెలంగాణ కోసం ఉద్యమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ముందుకు తెచ్చి, ప్రాంతీయ అసమానతలు, అన్యాయాలపై గళమెత్తారు. గల్లి నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని విస్తరించి, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారన్నారు. 2009లో ఆయన చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమానికి కీలక మలుపు తిప్పింది. ఆ దీక్షతో దేశవ్యాప్తంగా తెలంగాణ అంశం ప్రధాన చర్చగా మారింది. దీర్ఘకాల పోరాటం ఫలితంగా 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఇది కేసీఆర్ పట్టుదల, ధైర్యం, నాయకత్వానికి నిదర్శనం అని అన్నారు. కేవలం రాష్ట్ర సాధనతో ఆగకుండా, రాష్ట్ర అభివృద్ధికి ఆయన కృషి అపారమైనదని. రైతు సంక్షేమం, పేదల కోసం సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.తెలంగాణ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి , పోలీస్ గోవింద్ రెడ్డి, ధర్మారెడ్డి , మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు మహిపాల్ రెడ్డి, చింత వెంకట్, బల్వంత్ రెడ్డి, బైండ్ల గోపాల్, మధుసూదన్ రెడ్డి, కామేశ్వరరావు , అక్రమ్, వంశీ, తిరుపతి , భూషణ్, దిలీప్, ఎల్లయ్య, బాబీ, ప్రభాకర్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మిర్యాలగూడకు చెందిన డిప్యూటీ సీఎం సీపీఆర్ఓ మధుసూదన్ ఆకస్మిక మృతి

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 27:** మిర్యాలగూడకు చెందిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సీపీఆర్ఓ మధుసూదన్ సోమవారం ఆకస్మికంగా మరణించడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆయన మృతిపై జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థి నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.అంచెలంచెలుగా ఎదిగిన మధుసూదన్, మిర్యాలగూడలోనే పాత్రికేయ వృత్తిని ప్రారంభించి తక్కువ కాలంలోనే ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో ఆంధ్రజ్యోతి స్టాఫర్‌గా గుర్తింపు పొందారు. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించడం జర్నలిస్టులకు ఆనందాన్ని కలిగించింది. అయితే స్వల్పకాలంలోనే ఆయన మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.ఆయన మృతిపై ఖాజా హమీదుద్దీన్, రంగా శ్రీనివాస్, ఎండి. అస్లాం, పుప్పాల యాదగిరి, వాడపల్లి రమేష్, కలిమేల నాగయ్య, ఖాజా నాజిముద్దీన్, జి. వెంకన్న, మనోజ్, బి. అశోక్, రమేష్, జంగా లక్ష్మణ్ యాదవ్, కిషోర్, కె. నాగచారి, మంద సైదులు, గుండా మహేష్, జయరాజు మచ్చ శ్రీనివాస్, రాజారామ్ తదితరులు సంతాపం తెలిపారు.మిర్యాలగూడ డివిజన్‌లో విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలిచిన మధుసూదన్ మరణం బాధాకరమని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ పేర్కొన్నారు. ఆయన మృతికి విద్యార్థి ఉద్యమం విప్లవ జోహార్లు తెలిపింది.మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడిగా, నల్లగొండ జిల్లా ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్‌గా పనిచేసిన ఆయన అనేక కార్యక్రమాల్లో వక్తగా సందేశాలు అందించారు.ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆయన మృతిపై సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది.

# చిమ్మపూడి డబల్ బెడ్ రూమ్స్ మౌలిక సదుపాయాలను కల్పించి గృహ ప్రవేశాలు చేయాలి

**సీపీఐ జిల్లా సమితి సభ్యుడు చింతల రమేష్ డిమాండ్**

**లబ్ధిదారులకు పట్టాలిచ్చి 4 నెలలు అవుతున్న పట్టించుకోకుండా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా అధికారులు**

**సీపీఐ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే లో కలెక్టర్ కి విన్నతి పత్రం ఇచ్చిన లబ్ధిదారులు సానుకూలంగా స్పందించిన కలెక్టర్**

**విద్యుత్, మంచినీళ్ళు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ**

**గృహ ప్రవేశాలు చేయకపోవడం ఫలితంగా ఇళ్ళు లేక అద్దె ఇళ్లలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు**

**మౌలిక వసతులు కల్పించి గృహ ప్రవేశాలు చేయకపోతే ఆందోళనలు చేస్తాం -సీపీఐ జిల్లా సమితి సభ్యుడు చింతల రమేష్**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో నిర్మించిన 55 డబల్ బెడ్ రూమ్స్ కి మౌలిక సదుపాయాలను కల్పించి గృహ ప్రవేశాలు చేయాలనీ లబ్ధిదారులకు పట్టాలిచ్చి 4 నెలలు అవుతున్న పట్టించుకాకుండా జిల్లా అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే మౌలిక వసతులు కల్పించి గృహ ప్రవేశాలు చేయకపోతే ఆందోళనలు చేస్తాం అన్ని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు చింతల రమేష్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కలెక్టరేట్ సముదాయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో నూతన కలెక్టర్ కి సీపీఐ ఆధ్వర్యంలో లబ్ధిదారులు విన్నతీ పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సమితి సభ్యుడు చింతల.రమేష్ మాట్లాడుతూ నూతన జిల్లా కలెక్టర్ కి సమస్యతో స్వాగతం పలికమని, కలెక్టర్ గారు కూడా సమస్యలపై చాలా సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. చిమ్మపూడి గ్రామంలో 2018 నుండి నిర్మించిన 55 డబల్ బెడ్ రూమ్స్ శిధిలావస్థకు చేరే ప్రమాదం ఉందని ఎనిమిది ఏళ్ల నుండి పేద ప్రజలకు పంచకుండా అధికారులు తీవ్ర నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 4 నెలల క్రితం లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చారని, కానీ వాటికి విద్యుత్, మంచినీళ్ళు, రోడ్లు, డ్రైనేజీ మౌలిక సదుపాయాలను కల్పించలేదని ఫలితంగా గృహ ప్రవేశాలు జరగక లబ్ధిదారులు ఏళ్ల తరబడి అద్దె ఇళ్లలో రెంటుకు ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక యం.ఎల్.ఏ మంత్రి తుమ్మల దృష్టికి తీసుకెళ్ళమని, మంత్రి చెప్పిన అధికారులు తీవ్ర నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని,వెంటనే జిల్లా ఉన్నత అధికారులు స్పందించి వెంటనే మౌలిక వసతులు కల్పించి గృహ ప్రవేశాలు చేయకపోతే భవిష్యత్ లో లబ్ధిదారులను అందరిని సమీకరించి పోరాటం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఉల్లెబోయిన విష్ణుమూర్తి పార్టీ నాయకులు చంద్రమ్మ లబ్ధిదారులు షేక్ తుఫాన్ లాల్ వాడపల్లి రమేష్ జింకలరవి ముద్రబోయిన గోపి సర్వేశ్వరరావు ఓబుల సుజాత కాతం వాణి షేక్ రజియా పొన్నం సుగుణ జల్లి సరస్వతి వాడపల్లి సరస్వతి వాడపల్లి.సునీత కొండం నాగమణి జింక్కల మమత నారపోగు కల్పన సంగపోశీగు అనూష మగతాల అశ్వినీ దశరథ శ్రావణి దశరథ శ్రావణి సచ్చా సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో శ్యామ్ ఎలక్ట్రానిక్స్ & రియల్ ఎస్టేట్ ప్రారంభం



**కోదాడ, ఏప్రిల్ 27 ( క్రైమ్ మిర్రర్ ):** వ్యాపారపరంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం కోదాడ అని, నాణ్యమైన సేవలతో వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం పట్టణంలో శ్యామ్ ఎలక్ట్రానిక్స్ అండ్ రియల్ ఎస్టేట్ సంస్థను ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ఎదగాలని సూచించారు. తాము ఉపాధి పొందడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. నాణ్యమైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందుతూ శ్యామ్ ఎలక్ట్రానిక్స్ అండ్ రియల్ ఎస్టేట్ కోదాడలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ తమ దుకాణంలో కొన్ని వస్తువులపై ఆకర్షణీయమైన తగ్గింపులు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, భాస్కర్, నిర్వాహకులు శ్యామ్, హరినాథ్, సుబ్బారావు, ఇమ్మానియేల్, ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పురుగు మందులు విత్తన డీలర్ల వెల్ఫేర్ అసోసియేషన్ బంద్ విజయవంతం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఎరువుల కంపెనీలు సెకండరీ ఫ్రైట్ ద్వారా ఎరువుల సరఫరా చేయడం, రాయితీ ఎరువులకు ఇతర ఉత్పత్తులను లింకు చేసి అమ్మకాలు చేయించడం వంటి విధానాలకు వ్యతిరేకంగా మహారాష్ట్రలోని ఎరువుల డీలర్లు చేపట్టిన నిరవధిక బందుకు మద్దతుగా సోమవారం నేలకొండపల్లి పురుగుమందులు, విత్తన డీలర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన బంధు విజయవంతమైంది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ఎరువుల, విత్తన దుకాణదారులు తమ షాపులను స్వచ్ఛందంగా మూసివేసి నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎరువులు, పురుగు మందులు విత్తన డీలర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ఆగ్రో డీలర్లు ఐక్యంగా బందులో పాల్గొని ఆయా కంపెనీలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు డీలర్లు మాట్లాడుతూ సెకండరీ ఫ్రైట్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, రాయితీ ఎరువులకు ఇతర ఉత్పత్తుల లింక్ అమ్మకాలు తక్షణమే నిలిపివేయాలని, డీలర్ల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎరువులు, పురుగుమందుల విత్తన డీలర్ల వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గెల్లా వెంకటేశ్వరరావు, చవళం ప్రవీణ్, రామారావు, వెంకటేశ్వరరావు, రామ్మోహన్ రావు, రాధాకృష్ణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కవి సీతారాంకు జీవన సాఫల్య పురస్కారం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కవి, విమర్శకులు విశ్రాంత తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ కాళోజీ అవార్డు గ్రహీత రావుల పాటి సీతారాం కు నాగర్ కర్నూల్ కు చెందిన సి.ఎన్.ఆర్ విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికి అందజేసే చింతలపల్లినిర్మలాదేవి- నారాయణ రావు జీవన సాఫల్య పురస్కారం 2026 ప్రదానోత్సవం ఈనెల 30 న హైదరాబాద్ లో తెలంగాణ సారస్వత పరిషత్ లో జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత కరపత్రాన్ని సోమవారం నాడు ఖమ్మం ఈస్తటిక్స్ ఆధ్వర్యంలో హార్వెస్ట్ పాఠశాలలో కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీ రెడ్డి, కేంద్ర సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కవి ప్రసేన్, కాకి భాస్కర్, బోడపట్లరవీందర్, రాజేశ్వర్ ఆవిష్కరించారు ఈసందర్భంగా రవిమారుత్ మాట్లాడుతూ గత సంవత్సరం ఈ అవార్డును భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కు గుమ్మడి నర్సయ్య కు అందజేయగా ఈ ఏడాది ఖమ్మం కు చెందిన సీతారాం కు రావడం ప్రత్యేకతగా నిలిచిందని వెల్లడించారు ఈకార్యక్రమంలో సాహిత్య అభిమానులు పాల్గొనాలని కోరారు.



# స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం...

**పేదలకు ఉచిత వైద్య సేవలు అభినందనీయం.**

**మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు.**

**కోదాడ ఏప్రిల్ 27( క్రైమ్ మిర్రర్ )కోదాడ:** పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని 34వ వార్డులో స్థానిక కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండు సహకారంతో కుర్రి సీతారాములు జ్ఞాపకార్థం ఆయన, 10 వ వర్ధంతి సందర్భంగా యశోద హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో దాదాపు 400 మందికి అన్నిబ రకాల వ్యాధులతో పాటు షుగర్, బీపీ, ఈసీజీ, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. లయన్స్ కంటి ఆసుపత్రి వారిచే కంటి పరీక్షలు చేసి మందులు అందించడంతోపాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. సామాజిక సేవలో స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ గంధం బాలేంద్ర,పాండు లు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల తో పాటు వైద్యులను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కౌన్సిలర్లు నాగేశ్వరరావు, వంగూరి గోపి, తోట శ్రీను, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, గుండె పంగు రమేష్, కాంపాటి పుల్లయ్య, ఏర్పుల తిరుప్, శ్రావణ్, కుర్రి నాగరాజు, కుర్రి శ్రీను, కుర్రి వెంకమ్మ,కుడుముల శ్రీను, వంశీ, హేమావతి, చిట్టిప్రోలు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గం చారగొండ మండలం చంద్రయాన్ పల్లి గ్రామానికి చెందిన కందుకూరి మధు ఆకస్మికంగా మృతి చెందారు స్థానిక టిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి పార్టీ నాయకుల ద్వారా రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఏ చిన్న సమస్య వచ్చినా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో పిల్లల చదువుల కోసం కూడా ఆర్థికంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ ఆర్ యువసేన నాయకులు ముత్యాల రమేష్, జిల్లెల్ల వార్డు సభ్యులు ముత్యాల నరేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీను, ఉపాధ్యక్షులు రామస్వామి, మాజీ సర్పంచ్ అప్పల సత్తయ్య గౌడ్, నాయకులు రామకృష్ణ, బాలస్వామి గౌడ్, మల్లేష్, శ్రీను, వెంకయ్య, రవి కుమార్, రాకేష్, మహేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# తర్రే మల్లేష్ యాదవ్, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి లకు పలువురి నివాళులు



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పెట్ సర్కిల్ లో గల నాదర్గుల్ డివిజన్ నాదర్గుల్ గ్రామ వాస్తవ్యులు మాజీ ఎంపీటీసీ సభ్యులు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కీర్తిశేషులు తర్రే మల్లేష్ యాదవ్, మరియు బడంగ్ పెట్ క్లస్టర్-1 అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి సంతాప సభను బడంగ్ పేట్ క్లస్టర్ 1&2 బిజెపి శాఖ ఆధ్వర్యంలో తోట ఎట్ట రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై మల్లేష్ యాదవ్ మరియు రామకృష్ణారెడ్డిల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారందరూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని అందించి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. సంతాప కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, మోర్చా నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

## తహసిల్దార్ కార్యాలయ ముట్టడి సందర్భంగా సిపిఎం డిమాండ్

క్రైమ్ మిర్రర్ వలిగొండ:రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి, మరియు వితంతువులకు వికలాంగులకు నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని,ఇందిరమ్మ రెండో విడత ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటిస్తూరాజకీయాలకు తావు లేకుండా గ్రామ సభల ద్వారానే గుర్తించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం వలిగొండ తహసిల్దార్ కార్యాలయం ముట్టడిని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో 57 సంవత్సరాలు నిండిన వృద్ధులకు, వితంతువులకు 4000 రూపాయలు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు 6000 రూపాయలు ఇస్తామని, కుటుంబంలో భార్యాభర్తలకు తేడా లేకుండా ఇస్తామని ప్రకటించి వారు అధికారంలోకి వచ్చి 29 నెలలు గడుస్తున్న నేటికీ హామీలను అమలు




చేయడం లేదని విమర్శించారు. అదేవిధంగా ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మరోవైపు ఇంటి స్థలం ఉన్నవారికి నూతన ఇండ్లను ఇస్తామని ప్రకటించి ప్రతిష్టాత్మకంగా చేపట్టామని చెప్పుకునే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించడం లేదన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల ద్వారా గుర్తించకుండా తమ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో నింపిన ఇందిరమ్మ కమిటీల ద్వారా కాంగ్రెస్ కార్యకర్తల పథకంగా మారుస్తున్నారని విమర్శించారు గత పాలకులు చేసిన పొరపాట్లను చేయకుండా పారదర్శకంగా చేస్తామని ఇచ్చిన హామీని విస్మరించాలని గుర్తు చేశారు ఇప్పటికైనా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయాలకు తావు లేకుండా ఇల్లు లేని పేదలందరినీ గుర్తించి గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో లింకు రోడ్ల సమస్యలు ప్రజలను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వెంటనే స్థానిక సమస్యలను పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని,స్థానిక ఎమ్మెల్యే వలిగొండ మండల సమస్యలపై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు అనంతరం స్థానిక డిప్యూటీ తహసిల్దార్, మరియు ఎంపీడీవోలకు దరఖాస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కల్కూరి రామచందర్, చీర్క శ్రీశైలం రెడ్డి, దుబ్బ లింగం,కవిడే సురేష్, కల్కూరి ముత్యాలు,కర్ణ కంటి యాదయ్య, బూడిద మనమ్మ, వలిగొండ పట్టణ నాయకులు శీలంఇందిర,కొండూరు సత్తయ్య,వివిధ గ్రామాల నాయకులు దొడ్డి బిక్షపతి,సిర్పంగి శ్రీరాములు,పలుసం స్వామి,మారబోయిన నరసింహ,సల్ల ఐలయ్య,దయ్యాల మల్లేశం,రాధారపు మల్లేశం, పలసం లింగం,కందకట్ల సాయిరెడ్డి,గుండెపురి నరసింహ,కొమ్ము స్వామి,చేగూరి నగేష్,నారి రామస్వామి,ఉంద్రాటి పాపయ్య,ఏటెల్లి నరసింహ,రేపాక ముత్యాలు,రాపోతు వెంకులు,భూపతి రాములు,బంధారపు ధనంజయ,రుద్రపల్లి రామలింగం ,జక్క రాఘవరెడ్డి,గంగాపురం వెంకటేశం, మారబోయిన ముత్యాలు,పెద్ద బోయిన భీమరాజు,వడ్డెమాని రవి,కాటేపల్లి వెంకటేశం,మైసొల్ల నరేందర్, ఎడవెల్లి రాములు,వీరమల్ల శ్రీకాంత్, దేశపాక మల్లయ్య,పాలోజు శంకరాచారి,రుద్రపల్లి లింగయ్య,మంద సంజీవ,గోలన్ కొండ బాలనరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు 30న ఇంటర్వ్యూలు



**రామకృష్ణాపూర్ ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్) :** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీ నిరుద్యోగ యువతి,యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఎంపిక ప్రక్రియ ఈ నెల 30న చేపట్టనున్నారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆన్లైన్లో దరఖాస్తు చేసిన అభ్యర్థులకు గురువారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ సోమవారం ప్రకటనలో తెలిపారు.వివిధ బ్యాంకుల మేనేజర్లు అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసి అర్హులైన వారిని ఎంపిక చేయనున్నారు.దరఖాస్తు చేసిన అభ్యర్థులు విద్యార్హత, కులం,ఆదాయ ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలు, పాస్పోర్ట్ సైజు ఫోటోతో హాజరుకావాలని సూచించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# ఆస్తి పన్నుపై 5% రాయితీ

## ఏప్రిల్ 30లోపు చెల్లించాలి: కమిషనర్



**క్యాతనపల్లి, ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్) :** క్యాతనపల్లి పురపాలక సంఘ పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించే వారికి 5 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ సోమవారం ఒక తెలిపారు.తెలంగాణ పురపాలక చట్టం-2019 సెక్షన్ 100(1) ప్రకారం ఏప్రిల్ 1 నుంచి 30 వరకు పన్ను చెల్లించిన వారికి ఈ రిబేట్ వర్తిస్తుందని పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులను మార్చి 31లోపు పూర్తిగా చెల్లించిన వారే ఈ రాయితీకి అర్హులని స్పష్టం చేశారు. రాయితీ పొందేందుకు కేవలం నాలుగు రోజులు మాత్రమే గడువు మిగిలి ఉండటంతో,పట్టణ ప్రజలు ఏప్రిల్ 30లోపు పన్నులు చెల్లించి ప్రభుత్వ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు. పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సంఘటన్ సృజన్ అభియాన్ సమీక్ష లో పాల్గొన్న దైద రవీందర్



**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** హైదరాబాద్ గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మగాని మహేష్ గౌడ్ , రాష్ట్ర వ్యవహారాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , ఏ ఐ సి సి కార్యదర్శి రాష్ట్ర ఇంచార్జ్ సచిన్ రావంత్ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంఘటన్ సృజన్ అభియాన్ సమీక్ష లో పాల్గొన్న దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

# సిపిఎం మండల కమిటీ సమావేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను వాడవాడలా ఘనంగా నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తెలిపారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక కా, మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వ కార్మిక,కర్షక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరశిస్తూ గ్రామ గ్రామాల్లో ప్రదర్శనలు,సభలు, జంధావిష్కరణ లు చేపట్టనున్నారని అన్నారు.పోరాడి సాధించిన కార్మిక, కర్షక చట్టాలను తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి కార్యకర్తలు మేడే వేడుకలలో పాల్గొని ర్యాలీ ని జయప్రదం చేయాలని కోరారు.అరూరి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కల్లూరి కుమార స్వామి, కందగట్ల గణేష్, మెట్టు నర్సింహా, అక్కెనపల్లి నాగయ్య, పాలమాకుల అర్జున్, కోనేటి రాములు, ఐతరాజు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి ఐ.పీ.స్ సూచనలతో ఎల్బీనగర్ పరిధిలోని పిట్టల బస్తీలో ప్రజా పాలన అవగాహన సదస్సు

**ఎల్బీనగర్ ఏప్రిల్ 27 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి సుమతి ఐపీఎస్ ఆదేశాల మేరకు, మల్కాజిగిరి ఉమెన్ సేఫ్టీ డి.సి.పి. టీ. ఉషా రాణి సూచనల మేరకు మల్కాజిగిరి ఏ.హెచ్.టి.యు. మరియు ఎల్.బి. నగర్ పి.ఎస్. వారి ఆధ్వర్యంలో , ఎల్. బి. నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో గల పిట్టెలబస్తీ లో ప్రజా పాలన అవగాహనా సదస్సును ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఏ.హెచ్.టి.యు. యస్.ఐ. యండి. ఖలీల్ అహ్మద్, ఎల్. బి . నగర్, యస్.ఐ. సతీష్, ఐ.ఏ.యస్.ఐ. జి. రంగా రెడ్డి, మహిళా ఏ.యస్.ఐ. ఎన్. మీనా కుమారి , హెడ్ కానిస్టేబుల్ మురలి, ఎల్. బి. నగర్ పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ శంకరయ్య మరియు ఎస్ పి ఓ ప్రభాకర్ రావు గార్ల ఆధ్వర్యంలో కాలనీ ప్రజలకి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో యస్.ఐ. యండి. ఖలీల్అహ్మద్ కాలనీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ లింగ వివక్ష గురించి మహిళలను మోసపూరితంగా లేదా బలవంతంగా అపహరించి బలవంతంగ వ్యభిచారం చేయించడం, చిన్నపిల్లల పై అఘాయిత్యాలు, బాలలను అమ్మడం, అమ్మి వారితో బిక్షాటన చేయించడం, బాలికలను వేధించడం, అవయవాల మార్పిడికి వీళ్ళను ఉపయోగించడం మరియు మహిళలకు ప్రయాణంలో టి.సేఫ్ అప్లికేషన్ ఉపయోగించడం, రోడ్డు భద్రత, మత్తు పదార్థాల



వాడకం, కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష, భారతీయ సాక్ష్యా అధినియమ్ లపైన అవగాహన కల్పించారు. సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలకు గురి అయితే వెంటనే డయల్-1930, ఉమెన్ హెల్ప్ లైన్-1091/181, చైల్డ్ హెల్ప్ లైన్-1098/112, డయల్-100/112 నంబర్లకు డయల్ చేయాలని సూచించారు. ఈ సదస్సులో పోలీసు అధికారులు కూడా పాల్గొన్నారు.

# భూమి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి --- వృద్ధ దంపతుల వినతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన ఏనుగు బాల్రెడ్డి (86), సత్తమ్మ (70) దంపతులు తమ పోషణ బాధ్యతను కుమారుడు నిర్వర్తించడం లేదని ఆరోపిస్తూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ను ఆశ్రయించారు. తమకు ఉన్న ఐదెకరాల వ్యవసాయ భూమిని తమ రెండో కుమారుడి పేరునకు రిజిస్ట్రేషన్ చేపించుకొని ప్రస్తుతం తమను పట్టించుకోవడం లేదని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. వృద్ధ దంపతులకు ఇద్దరు కుమారులు ఉండగా, సర్వే నెంబర్లు 170, 203లో ఉన్న ఐదు ఎకరాల మూడు గుంటల వ్యవసాయ భూమిని రెండో కుమారుడు ఇంద్రారెడ్డి బ్యాంకు రుణం కోసం అంటూ చెప్పి గతంలో గిఫ్ట్ డీడ్ ద్వారా తన పేరుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అనంతరం తల్లిదండ్రుల పోషణ బాధ్యత తీసుకుంటానని హామీ ఇవ్వడంతో కోర్టులో వేసిన కేసును 2024లో ఉపసంహరించుకున్నట్లు ఆ వృద్ధ దంపతులు తెలిపారు. అయితే, ఆ తర్వాత కూడా తమను కుమారుడు పట్టించుకోవడం లేదని, రోజువారీ అవసరాలు కూడా తీర్చడంలో నిర్లక్ష్యం చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కుమారుడి పేరిట ఉన్న భూమి రిజిస్ట్రేషన్ను రద్దు చేసి తిరిగి తమ పేరునకు మార్చాలని కలెక్టర్ను వారు కోరారు.

క్రైమ్ మిర్రర్
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా,
మండలవారీగా, షాద్నగర్ ,
కేశంపేట, కడ్తాల్, కందుకూరు,
కొత్తూరు, తలకొండపల్లి
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆతక్తిగలవారు ఈక్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# పాత్రికేయుల సమస్యలను మీరైనా పరిష్కరించండి : టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



హైదరాబాద్(క్రైమ్ మిర్రర్): జర్నలిస్టుల సమస్యలు చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్నాయని, మీరైనా వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ నూతన స్పెషల్ కమీషనర్ ముకుందరెడ్డిని కోరారు. స్పెషల్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ముకుంద రెడ్డిని సోమవారం ఆయన పలవురు ఫెడరేషన్ నాయకులు కలిసి అభినందనలు తెలిపి జర్నలిస్టుల పెండింగ్ సమస్యల పత్రాన్ని అందజేశారు. బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి కేటాయింపులు లేవని, జర్నలిస్టుల సంక్షేమం, చిన్న, మధ్యతరహా పత్రికలు, పిరియాడికల్స్ పట్ల గత రెండేళ్లుగా ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, సరైన అడ్వర్టయిజ్మెంట్స్ లేవని, ప్రభుత్వం ఇచ్చిన అడ్వర్టయిజ్మెంట్స్ కి బిల్స్ ఇవ్వడం లేదని, ఫలితంగా ప్రచురణకర్తలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో పడ్డారని మామిడి సోమయ్య పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రకటనలకు సంబంధించిన బిల్లులు గత రెండు సంవత్సరాలుగా ఇవ్వకపోగా, పైగా గత కొన్ని నెలలుగా పిరియాడికల్స్ కు ప్రభుత్వం ఇచ్చే ప్రకటలు పూర్తిగా నిలిపివేశారని, ఒకవైపు ప్రభుత్వ ప్రకటనలు సరిగా లేక మరోవైపు పెండింగ్ బిల్లులు రాక అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ గత రెండేండ్లుగా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని ఆయన కమీషనర్ ముందు ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా రాష్ట్రంలో అనేక చిన్న, మధ్యతరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా చాలా ఏళ్లుగా పెండింగ్ లో పెట్టారు. దీని వల్ల చాలామంది పత్రికల నిర్వాహకులైన జర్నలిస్టులు ఆర్థిక భారం మోయలేక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ అనుమతితో నడుస్తున్న పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు లేవు, కనీసం అక్రెడిటేషన్ కార్డులైనా ఇవ్వడం లేదు, కావున వెంటనే ఈ సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో చిన్న మధ్య తరహా పత్రికలను ఆదుకోవాలని కోరుతున్నాం. అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలి. కేబుల్ ఛానల్ లకు అక్రెడిటేషన్లు జారీ చేసే విషయంలో స్పష్టత ఇవ్వలేదు. కేబుల్ ఛానల్ లకు పాత పద్ధతిలోనే అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే విధంగా జీవో 252 ను సవరించాలి. ఇకపోతే జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వలేదు. అనేక రాష్ట్రాల్లో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇస్తుండగా మన రాష్ట్రంలో ఏ ఒక్క సీనియర్ జర్నలిస్టుకి పెన్షన్ ఇవ్వడంల్లదని అన్నారు. రెండేళ్ళుగా జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని, పాత కార్డులకు ప్రతీ రెండు నెలలకోసారి స్టిక్కర్ వేస్తూ పొడిగిస్తున్నారని, కొత్త అక్రెడిటేషన్ కార్డుల జారీకి జీవో 252 విడుదలై మూడు నెలలైనా ఇంత వరకు కార్డులు ఇవ్వలేదని, పాత కార్డుల గడువు ఇంకో రెండు రోజులే ఉండగా కొత్త కార్డులు ఇంకా ఇవ్వకపోవడం ఆందోళనకరమని మామిడి సోమయ్య పేర్కొన్నారు. అదే విధంగా జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులు ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అవి కూడా ఇంత వరకు లేవు. కావున సమస్యలను తమరు సానుకూలంగా పరిశీలించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు. కమీషనర్ ను కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సామ్రాట్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్, కో-కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు గోవింద్, రవి కుమార్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 27 :క్రైమ్ మిర్రర్ : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లు వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 57అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. సోమవారం ప్రజావాణికి అందిన దరఖాస్తులలో రెవిన్యూ శాఖ 39,జిల్లా పంచాయతీ 5, చేనేత మరియు జౌళి 4, మున్సిపాలిటీ 2 , శిశు సంక్షేమ 2, జిల్లా వ్యవసాయ 2, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, హౌసింగ్, సర్వే ల్యాండ్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



నూతనకల్ (క్రైమ్ మిర్రర్): భారత రాష్ట్ర సమితి 26వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నూతనకల్ మండల కేంద్రము తో పాటు వివిధ గ్రామాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో గులాబీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ ను తిరిగి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ ప్రచార కార్యదర్శి రేసు వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు బిక్కి బుచ్చయ్య గౌడ్ నూతనకల్ గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ గ్రామ పార్టీఅధ్యక్షులు మొగుళ్ళ వెంకన్న విద్య సాగర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బత్తుల విజయ్ కుమార్,దేశపంగు మధు, పాల్వాయి గణేష్ సర్పంచులు లింగరాజు యాదవ్, సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి,కోటేష్ నాయక్ జటంగి సరిత కృష్ణ,మాదాసు వెంకన్న,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### బీరోలు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ యజమాని

# నిర్లక్ష్యం వలన ప్రమాదం

**పెట్రోల్ అయిపోయిందని రోడ్డుకు అడ్డంగా కనపడని చైనా వైరు కట్టిన యజమాని ప్రయాణికుని మెడకు తగిలి తీవ్ర గాయాలు**

**రెప్పపాటులో ప్రాణం మిగిలింది.. ప్రమాదానికి గురైన వ్యక్తి వైద్యం కోసం ఆస్పత్రికి తరలింపు**

**పెట్రోలు బంకు యజమానిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక స్టేషన్లో ఫిర్యాదు**

**తక్షణమే పెట్రోల్ బ్యాంకును నిలిపివేయాలి**



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: తిరుమలాయపాలెం మండల పరిధిలోని బీరోలు గ్రామంలో పెట్రోల్ డీజిల్ కొరత వాహనదారుడు ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో దమ్మాయిగూడెం నుండి నందిపాటి ఉపేందర్ బచ్చోడు వైపు ప్రయాణిస్తున్న సమయంలో బీరోలు దగ్గర ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ముందు పెట్రోల్ అయిపోయిందని చెప్పుతూ యజమాని రోడ్డుకు అడ్డంగా ఒక వైర్ కట్టివుంచాడు.ఆ వైర్ స్పష్టంగా కనిపించకపోవడంతో అతను వెళ్తుండగా ఆ వైర్ మెడకు తగిలి తీవ్ర గాయమైంది. వెంటనే అతన్ని హాస్పిటల్‌కు వెళ్లి చికిత్స చేపిస్తున్నారు. ఈ ఘటన పూర్తిగా పెట్రోల్ బంక్ యజమాని నిర్లక్ష్యం వల్ల జరిగింది ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించే విధంగా రోడ్డుకు అడ్డంగా వైర్ కట్టడం చాలా ప్రమాదకరం మరియు చట్టవిరుద్ధంఅందువల్ల ఈ ఘటనపై దర్యాప్తు చేసి సంబంధిత పెట్రోల్ బంక్ యజమానిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అతనికి జరిగిన నష్టానికి న్యాయం చేయవలసిందిగా బంకు యజమాని పై చర్యలు తీసుకోవాలని అవసరమైతే బంకును సీజ్ చేయాలని గాయపడిన వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు ఈ సందర్భంగా గ్రామ నాయకులు నందిపాటి బూబమ్మ అనిల్ మధు శ్రీకాంత్ ఆంజనేయులు వెంకన్న నాగేశ్వరావు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెల్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండావిష్కరణ



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి": జిల్లెల్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండావిష్కరణ కార్యక్రమం సోమవారం కన్నుల పండువగా ఘనంగా జరుపుకున్నారు. గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ పి. పాండు గౌడ్, మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య, మాజీ ఎంపీటీసీ శోభా శేఖర్ రెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షుడు ముత్యాల రమేష్, గ్రామ వార్డు సభ్యులు ముత్యాల నరేష్, చి. ఆంజనేయులు లతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షులు పి. జంగయ్య గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పి. పాండు గౌడ్, గుమ్మకొండ లక్ష్మయ్య, ఎముక యాదయ్య, కుమ్మరి శ్రీను,చిక్కొండ బంగారి , కంటే చిన్నయ్య,, జి. వినయ్, పి. శేఖర్ గౌడ్, సత్తూరి శ్రీను, కుమ్మరి ఆంజనేయులు, చికొండ మల్లయ్య, మొర శ్రీరాములు, నాప జంగయ్య, జి. క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....

మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి, ప్రియతమ నేత కే సీ ఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప సొసైటీ లేబర్ అడ్డా వద్ద పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ వేడుకలో శ్రీనివాస్ గౌడ్ గారితో కలిసి సీనియర్ నాయకులు బిక్షపతి ముదిరాజ్ , నార్సింగ్ , నర్సింహా , బాలరాజు, వినోద్ రెడ్డి , లక్ష్మణ్ , నవీన్ , వసంత్ నరేంద్ర రెడ్డి ,సలీమ్ భాయ్, నీలేష్,రాజు,భరత్, , దామోదర్ పాల్గొని కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు.పార్టీ సాధించిన విజయాలను గుర్తుచేసుకుంటూ కేసీఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.



## నేటి యువతే దేశ భవిష్యత్తు

### డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: సీఐ పర్స రమేష్

### మందమర్రిలో బాలల భద్రతపై అవగాహన సదస్సు

మందమర్రి, ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్) : యువతే దేశ భవిష్యత్తని, వారు మాదకద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మందమర్రి సీఐ పర్స రమేష్ సూచించారు. ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా స్థానిక కళాశాలలో సోమవారం "బాలల భద్రత -- మాదకద్రవ్యాల నిర్మూలన" అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం కూడా దెబ్బతింటుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, సామాజిక అనర్థాలను వివరించి, వాటిపై చట్టపరమైన చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.బాలల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, వేధింపులు అనుమానాస్పద ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆపద సమయంలో డయల్ 100కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై నరేష్, కాసిపేట ఎస్సై ఆంజనేయులు, కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గులాబీ జెండాకు పాతికేళ్లు

**నాంచారి పేటలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**గ్రామ శాఖ అధ్యక్షుడు కంది వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో**



ఆత్మకూరు(ఎం)ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్): తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిన భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలం లోని నాంచారి పేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంది వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాంచారి పేట సర్పంచ్ బెల్లి మల్లేష్, పైళ్ల దయాకర్ రెడ్డి, పీసరి మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవల్ల నరసింహ, పైళ్ల నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, గంధమల్ల ఇస్తారి, యాదయ్య, మహేష్ వెంకటేష్, భాస్కర్, వెంకట్ రెడ్డి,సత్తిరెడ్డి, శ్రీను, శ్రీధర్,బాల్ రెడ్డి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ దత్తత జరగకుండా జాగ్రత్త వహించాలి

### స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ భాస్కర్ రావు

యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 27,క్రైమ్ మిర్రర్ : మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం యూనిట్ ద్వార 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా దత్తత సహాయ వాణీ అడాప్షన్ హెల్ప్ డెస్క్ మరియు చైల్డ్ వీక్ కి సంబంధించిన స్టాండిస్ ఏర్పాటును జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సందర్శించి దత్తతపై క్షేత స్థాయిలో పూర్తి అవగాహన తీసుకురావాలని తెలిజేశారు.అక్రమ దత్తత జరగకుండా చూసుకోవాలని సిబ్బందినీ అదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ వెంకా రెడ్డి.జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు. డీఆర్డీఓ నాగిరెడ్డి.డీఎంఎండ్ ఎచ్ ఓ మనోహర్, సి డబ్ల్యూ సి ఛైర్పర్సన్ జయశ్రీ,బీ ఆర్ బీ కో ఆర్డినేటర్ అనంత లక్ష్మీ. జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది,మహిళా సాధికారత టీం డీసీపీయూ,చైల్డ్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 మంగళవారం 28-4-2026

# గోమాతకు గౌరవం దక్కాలి....

ప్రభుత్వం గోవధ నిషేధ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి......

గోశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి.....



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** హైందవ సమాజం తల్లిగా భావించే గోమాతకు ప్రత్యేక గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం, సిద్దిపేట జిల్లా. పీఠాధిపతులు, విశ్వబ్రహ్మ శ్రీ వీరధర్మజ స్వామి, బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ప్రధాన కార్యదర్శి బోనకుర్తి విఠల్ పేర్కొన్నారు. సోమవారం గో సమ్మాన్ ఆహ్వాన అభియాన్ పిలుపు మేరకు బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డికి గోమాతలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో గోమాత ను రక్షించేందుకు గోవధ నిషేధం చట్టం ఉన్నప్పటికీ ఎక్కడ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం నిర్బంధంగా గోవధ నిషేధం చట్టాన్ని అమలు చేయాలన్నారు. అంతేకాకుండా గోమాతకు ప్రత్యేక గౌరవాన్ని కల్పించాలన్నారు. దేశమంతటా గో సేవ సక్రమంగా సమానంగా జరిగేలా చూడాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ఆవు పేడ గోమూత్రం ప్రాముఖ్యతను వ్యవసాయ మరియు ఇతర ఉపయోగాలలో పెరిగేలా పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయంలో రసాయన ఎరువులు నిరోధిస్తూ గో ఆధారిత వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. అన్ని రాష్ట్రాల్లో గోశాలలకి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గోవుల కోసం ప్రభుత్వం పశు గ్రాసాలను పెంచాలన్నారు. ప్రతి గ్రామంలో గోశాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గుహతులకు పాల్పడే వారికి, గోవుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారికి జీవిత ఖైదు వంటి కఠినమైన శిక్షలను అమలు చేయాలన్నారు. గోశాలలకు స్థానిక పరిశ్రమల నుండి సిఎస్ఆర్ నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి హైదరాబాద్ పశ్చిమ జిల్లా యువ ప్రభారి పుట్ట వినయ్ గౌడ్, బీరంగూడ గోశాల రాజస్థానీ గేర్ మండలి సభ్యులు దీపక్, పరమేశ్వర్, బచనారాం, ఓం ప్రకాష్, రాకేష్, లక్ష్మణ్, చేతన్, కైలాస్ మీనా, ముఖేష్ పూరి, గోకుల్ సింగ్, రామావుతార్, శుక్లాలాల్ పాల్గొన్నారు.



## ఐ అండ్ పీఆర్ నూతన కమీషనర్ కు టీడబ్ల్యూజేఎఫ్ నేతల అభినందనలు

**హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్)** రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ముకుందరెడ్డికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు అభినందనలు తెలిపారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సామ్రాట్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్, కో-కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు గోవింద్, రవి కుమార్, బ్రహ్మం తదితరులు సోమవారం మాసాబ్ ట్యాంక్ లోని సమాచార భవన్ లో కమీషనర్ ను కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు.

## వార్డు అభివృద్దే నా ధ్యేయం: కౌన్సిలర్ నాజియా మక్బూల్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వార్డు అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ పేర్కొన్నారు. సోమవారం తమ వార్డులో పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టారు. మురికి కాల్వల వద్ద మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. కల్వకుర్తి మున్సిపాలిటీలోని 18వ వార్డును పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అన్ని రకాల అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ,ప్రైవేటు ఆసుపత్రులు తప్పక రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 27, క్రైమ్ మిర్రర్ :** సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ అండర్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్-2010 ప్రకారం జరిగిన సమావేశంను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డిస్టిక్ రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు . ఈ సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొని మాట్లాడుతూ... యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులలో మినిమం స్టాండర్డ్స్ పాటించాలన్నారు, జిల్లాలో పెండింగ్ ఉన్న 17 పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులను రివ్యూ చేయడం జరిగిందన్నారు .ఈ 17 హాస్పిటల్లో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి మే 7 తారీఖు లోపు ఇన్స్పెక్షన్ రిపోర్ట్ సమర్పించాల్సిందిగా ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ప్రతినెలా డిస్టిక్ రిజిస్ట్రేషన్ అథారిటీ మీటింగు నిర్వహించడం జరుగుతుందన్నారు . కాబట్టి పెండింగ్ లేకుండా ఎప్పటి అప్లికేషన్ అప్పుడు పూర్తి చేయాలని సూచించడం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ కలెక్టర్ వెంకా రెడ్డి , అడిషనల్ ఎస్పీ లక్ష్మీ నారాయణ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. మనోహర్ ,ఐ.ఎం.ఏ ప్రెసిడెంట్ డా.కె ప్రభాకర్, డిఆర్ఏ సిబ్బంది పాల్గొన్నారు .

## విద్యార్థులకు విద్యతోనే భవిష్యత్తు

### రత్నం ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### మున్సిపల్ చైర్ పర్సన్ ముగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్, ఏప్రిల్ 27, క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ ముగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత ఎంసెట్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 45 రోజులు విజయవం తంగా ముగించుకున్న సందర్భంగా సోమవారం రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత మెటీరియల్ ను చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్పర్సన్ పావని రమేష్ గౌడ్ చేతుల మీదుగా మెటీరియల్ పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు పుస్తకాలు ఉపయోగించుకుని, ఎంసెట్ ఐఐటి,నీట్ లో మంచి ర్యాంకులు సాధించి రత్నం ఫౌండేషన్ కి,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్న రత్నం ఫౌండేషన్ చైర్మన్ యు మల్లేష్ ను, అధ్యాపక బృందాన్ని చైర్పర్సన్ ప్రత్యేకంగా అభినందించారు. రత్నం ఫౌండేషన్ వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించి వారి భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పావని రమేష్ , రత్నం ఫౌండేషన్ చైర్మన్ యు.మల్లేష్ , ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్, అధ్యాపకులు యు.గణేష్ , సనా , సురేఖ,సౌమ్య, శిరీష ,సిరి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వాహన డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసిన కార్మికురాలు శిరీష

### సర్టిఫికెట్ అందజేసిన జీఎం రాధాకృష్ణ

**మందమర్రి, ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్) :** మందమర్రి ఏరియాకు చెందిన మహిళా ఉద్యోగి హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి ఆదర్శంగా నిలిచారు. కాసిపేట-02 గనిలో జనరల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎం.శిరీష, రాజన్న సిరిసిల్లలోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ లో నిర్వహించిన 30 రోజుల ప్రత్యేక శిక్షణను పూర్తి చేశారు.ఈ శిక్షణలో భాగంగా భారీ వాహనాల నిర్వహణ, రోడ్డు భద్రత నియమాలు, సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై శిక్షణ పొందిన శిరీషకు, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ తన కార్యాలయంలో ధృవీకరణ పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, మహిళలు సాంప్రదాయ పనులకే పరిమితం కాకుండా సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం సమాజానికి మంచి సంకేతమని పేర్కొన్నారు.ఇలాంటి శిక్షణలు మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు ఉద్యోగ అవకాశాలను విస్తరిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డీజీఎం (పర్సనల్) అశోక్,రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ,ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు,స్ట్రక్చర్ కమిటీ సభ్యుడు సి.వి. రమణ,ఫిట్ సెక్రటరీ గీతిక,నాయకులు కంది శ్రీనివాస్ తదితరులు పాల్గొని శిరీషను అభినందించారు.



## అయ్యప్ప స్వాముల విరి అభివృద్ధికి సుంకిరెడ్డి సహకారం

### రేకుల షెడ్ నిర్మాణానికి రూ.92 వేల చెక్కు అందజేత..



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కైలాసగుట్టపై కల్వకుర్తి ధర్మశాస్త్ర భక్త బృందం వారు నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వాముల విరి అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తనవంతు తోడ్పాటును అందించారు. భక్తుల సౌకర్యార్థం అయ్యప్ప స్వాముల విరి రేకుల షెడ్ నిర్మాణానికి గతంలో ఇచ్చిన హామీ మేరకు షెడ్ నిర్మాణ ఖర్చు రూ.92 వేల చెక్కును ఈ నెల 25 తేదీ శనివారం రోజు ధర్మశాస్త్ర భక్త బృంద సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజానికి మార్గదర్శకాలని, భక్తులకు సౌకర్యాలు కల్పించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు అవసరమైన చోట సేవ చేయడమే తన లక్ష్యమని, ఇలాంటి దైవ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన వంతు తోడ్పాటును అందిస్తానని చెప్పారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.రేకుల షెడ్ నిర్మాణానికి సహకారం అందించాలని కోరిన వెంటనే స్పందించి, ఇచ్చిన మాట ప్రకారం రూ.92 వేల ఆర్థిక సహాయం అందజేసిన సుంకిరెడ్డి కి ధర్మశాస్త్ర భక్త బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల అవసరాలను గుర్తించి నిర్మాణానికి సహకరించడం గొప్ప విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ధర్మశాస్త్ర భక్త బృంద సభ్యులు శేఖర్ గౌడ్, మల్లేష్, శ్రీనివాసులు, చందు, రవి, రాజు, రవి సాగర్, హరీష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాల అల్లికలో బీఆర్ఎస్..కాంగ్రెస్[నేతల]పై విషప్రచారం

కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని కావాలనే దుష్ప్రచారం

అసత్యాలతో ప్రజల్లో గందరగోళం

ఆధారాలు లేకుండా బురద జల్లుతున్న బీఆర్ఎస్ నేతలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవపూర్ మండల కేంద్రంలో మరోసారి మాటల యుద్ధం తీవ్రరూపం దాల్చింది. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మహాదేవపూర్ ఉప సర్పంచ్ తుంగల శ్రీజ తీవ్రంగా ఖండించారు. రాజకీయ ప్రయోజనాల కోసం వాస్తవాలను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించాయి. ఈ సందర్భంగా తుంగల శ్రీజ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకురాలు కేదారి గీత చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని, అవి పూర్తిగా రాజకీయ ప్రేరితమైనవని పేర్కొన్నారు. ప్రజల దృష్టిని అసలు సమస్యల నుండి మళ్లించేందుకు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా, అసత్య ప్రచారాలతో రాజకీయ లాభం పొందాలని బీఆర్ఎస్ నాయకురాలు గీత ప్రయత్నిస్తోందని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని తుంగల శ్రీజ పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని, వాస్తవాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున శ్రీజ విజ్ఞప్తి చేసింది. అలాగే, అసత్య ప్రచారాలను వెంటనే నిలిపివేయాలని బీఆర్ఎస్ నాయకులను కోరింది.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 28-4-2026 9

# ప్రభుత్వ అవకాశాలను వినియోగించుకుని ఎదగాలి





## పిల్లలకు మేయర్ దర్ని మధుకర్ పిలుపు

**మంచిర్యాల, ఏప్రిల్ 27:** పిల్లలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ సూచించారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆఫ్టర్ కేర్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా బాలల భద్రత, రక్షణ వారాన్ని మే 2 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌లో ఉన్న పిల్లలకు అవసరమైన ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలు, జనన సర్టిఫికేట్లు, బ్యాంక్ ఖాతాలు తదితర పత్రాలను అందజేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటే పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ కొరతతో కష్టమర్లపై దెబ్బ..!!

**సరఫరా ఉన్నా "లేదంటూ" మోసం చేస్తున్నారా?**

**అధికారులు చూస్తున్నారే గానీ చర్యలు ఎక్కడ?**

**ప్రజల ఆగ్రహం పెరుగుతోంది..నిజం బయటపడుతుందా?**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలో కొంతమంది పెట్రోల్ బంకు యజమానులు ఉద్దేశపూర్వకంగా పెట్రోల్, డీజిల్‌కు కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ వినియోగదారులకు "స్టాక్ లేదు" అని చెప్పడం, పరిమితంగా మాత్రమే ఇంధనం ఇవ్వడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించిన జిల్లా అధికారులు తక్షణమే స్పందించారు. బంకుల వద్ద అక్రమాలు, నిల్వల దాచివేత, అధిక ధరలకు విక్రయం వంటి చర్యలు కఠినంగా నిషేధించబడినట్టు తెలిపారు. ప్రజల్లో భయం లేదా గందరగోళం సృష్టించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.


**అధికారులు జారీ చేసిన సూచనల ప్రకారం**

- ప్రతి పెట్రోల్ బంక్ వద్ద సరిపడా నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలి.
- వినియోగదారులకు స్పష్టమైన సమాచారం అందించాలి.
- అవసరమైన సందర్భాల్లో మాత్రమే పరిమితంగా సరఫరా చేయాలి.
- బంకుల వద్ద "చీశీ ళ్‌శీఎని" వంటి బోర్డులు అనవసరంగా ప్రదర్శించకూడదు.
- ధరల విషయంలో పారదర్శకత పాటించాలి.
- ప్రజల్లో ఆందోళన కలగకుండా సమర్థవంతమైన కమ్యూనికేషన్ నిర్వహించాలి.

ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న బంకులపై ఎసెన్షియల్ కామడిటీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, లైసెన్స్ రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి ఘటనలు గమనిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఇంధన సరఫరా సాధారణంగా కొనసాగేందుకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతోంది.

# ఈదురుగాలులకు క్రేన్ కూలి ఐదుగురు మృతి

**మరో 11 మందికి తీవ్ర గాయాలు.. శంకర్ పల్లి పరిధిలోని 'ఎన్సీసీ' కంపెనీలో ఘటన**






**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మండలం మహాలింగాపురం పరిధిలోని ఎన్సీసీ లిమిటెడ్ కంపెనీలో క్రేన్ కూలి ఐదుగురు కార్మికులు చనిపోయారు. మరో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, మేనేజ్ మెంట్ వివరాల ప్రకారం.. శంకర్ పల్లి మండలం మహాలింగాపురంలో ఎన్సీసీ కంపెనీలో భారీ క్రేన్లు, యంత్రాలు, కన్ స్ట్రక్షన్ మెషీన్ల రిపేర్, సర్వీసింగ్, స్పేర్ పార్ట్స్ స్టోరేజ్, స్టీల్ ఫ్యాబ్రికేషన్, మెటల్ వర్క్స్ చేస్తుంటారు. ఇందులో భాగంగానే కార్మికులు సోమవారం తమ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. సాయంత్రం సమయంలో భారీ ఈదురుగాలులు వీయడంతో వీరు పనిచేస్తున్న ప్రదేశంలో ఉన్న భారీ క్రేన్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ సమయంలో మొత్తం 16 మంది కార్మికులు ఉండగా.. ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారు. మరో ఇద్దరు ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మృతి చెందారు. 11 మందికి గాయాలు కాగా మేనేజ్ మెంట్ వారికి వెంటనే అంబులెన్స్ సాయంతో శంకర్ పల్లిలో లలిత, గాయత్రీ ఆస్పత్రులకు తరలించారు. వీరికి ప్రస్తుతం చికిత్స అందిస్తున్నామని , పరిస్థితి బాగానే ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. కాగా, కార్మికులంతా జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన వారిగా తెలిసింది. క్రేన్ వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, డీసీపీ**

క్రేన్ కూలిన సంఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే యాదయ్య, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డీసీపీ యోగేశ్ గౌతమ్, చేవెళ్ల కిషన్ , ఆర్డీవో పార్థసింహా రెడ్డి, సీఐ ముదుసరి అలీ, ఎమ్మార్వో సురేందర్ పరిశీలించారు. క్రేన్ కూలిన వద్ద సహాయక చర్యలను పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరుపై కంపెనీ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. గాయపడిన కార్మికులకు మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గాలి దుమారం కారణంతోనే ప్రమాదం జరిగిందని చెప్పారు. మృతుల కుటుంబాలు, క్షతగాత్రులకు సంస్థ నుంచి సాయం అందిస్తామని తెలిపారు. కాగా, పక్కనే ఉన్న రెండు షెడ్లకు ఎలాంటి ప్రమాదం జరగలేదు కానీ, 112 టన్నులు ఉన్న భారీ క్రేన్ గాలిదుమారంతో కూలిపోయిందని చెప్పడం అనుమానానికి తావిస్తోంది.

మృతి చెందిన కార్మికుల వివరాలు..( బీహార్ కి చెందిన వారు )

1. అలీ హుస్సేన్ 2. నాగేంద్ర సింగ్
3. సాజీమ్ 4. ముకేష్ కుమార్
5. సోను రజిబి

# నేలకొండపల్లి జంతు శాస్త్ర అధ్యాపకుడు నాగేశ్వర్ రావు గారి కి గజేసీ రేబ్బన ప్రిన్సిపాల్‌గా పదోన్నతి



**క్రైమ్ మిర్రర్ పాలేరు :** ఖమ్మం జిల్లాకు చెందిన ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (గజలా ) సెక్రటరీ శ్రీ బి. నాగేశ్వర్ రావు గారు, ప్రభుత్వ జూనియర్ కళాశాల నేలకొండపల్లిలో జంతుశాస్త్ర అధ్యాపకుడిగా సేవలందిస్తూ, ప్రస్తుతం GJC రేబ్బన ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా విద్యావర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గత 18 సంవత్సరాలుగా జంతుశాస్త్ర అధ్యాపకుడిగా విశేష సేవలందించిన ఆయన, విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేశారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ పరీక్ష విభాగంలో అనేక కీలక కార్యక్రమాల్లో పాల్గొని తన ప్రతిభను నిరూపించారు. ఖమ్మం జిల్లాలో 2018 సంవత్సరం నుండి ఇప్పటివరకు నిర్వహిస్తున్న ఎఅపసెట్ / నీట్ ఉచిత కోచింగ్ క్యాంపులలో కోఆర్డినేటర్ గా ప్రధాన పాత్ర పోషిస్తూ వందలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గదర్శకత్వం అందిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు పోటీ పరీక్షలపై అవగాహన కల్పించి మంచి ఫలితాలు సాధించేలా ప్రోత్సహిస్తున్నారు. అలాగే గజలా సంఘంలో కార్యకర్తగా, బాధ్యుడిగా సంఘ పిలుపునకు స్పందిస్తూ ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. అధ్యాపక హక్కుల కోసం , ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు కోసం నిరంతరం కృషి చేశారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తూ, బి సి మరియు యస్ సి స్టడీ సర్కిల్స్‌లో గ్రూప్స్ విద్యార్థులకు విషయ నిపుణుడిగా సలహాలు అందిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. ఇలాంటి సేవా తపన కలిగిన అధ్యాపక మిత్రునికి గౌట్ జూనియర్ కాలేజ్ రేబ్బన ప్రిన్సిపాల్‌గా పదోన్నతి రావడం పట్ల డీఈఓ కె.రవి బాబు గారు, జిల్లా ప్రిన్సిపల్ సంఘ అధ్యక్షులు సింహాచలం గారు కార్యదర్శి నవీన జ్యోతి గారు మరియు గజలా సంఘ అధ్యక్షులు ఙ. ప్రమీల గారు మరియు సంఘ బాధ్యులు ఇతర సంఘ అధ్యక్షులు మరియు బాధ్యులు,సహచర అధ్యాపక మిత్రులు , సంఘ నాయకులు నేలకొండపల్లి కళాశాల ప్రిన్సిపాల్ యల్ .వెంకటేశ్వర్లు,అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.



# నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఓ వరం

**చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్**

**చౌటుప్పల్,ఏప్రిల్ 27,క్రైమ్ మిర్ర ర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 3, 9 వార్డులలో ఎర్ర అనసూయ స్వామి దంపతులు, బాలకృష్ణ రమ దంపతులు ప్రభుత్వ సహకారంతో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కౌన్సిలర్లు పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, శివారెడ్డి,మల్లేష్, వెంకటేశం,దయాకర్, ఎల్లయ్య , 9వ వార్డు అధ్యక్షులు మలిగే మల్లేష్, బసవయ్య, సుర్కంటి బాలకృష్ణారెడ్డి, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి కృష్ణా జలాలు అందిస్తా

**వాటర్ ట్యాంక్, సివిల్ కోర్టు భూమి పరిశీలన....**

**మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్**



**చౌటుప్పల్,ఏప్రిల్ 27, క్రైమ్ మిర్రర్ :** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రతీ ఇంటికీ కృష్ణాజలాలు అందిస్తామని చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. అమృత 2.0 పథకం ద్వారా చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామ పరిధిలోని 8వ వార్డు లో నిర్మిస్తున్న హెడ్ ట్యాంక్ పనులను సోమవారం పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 50 జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భూమిని అధికారులు, బారా సోసియేషన్ మెంబర్స్ తో కలిసి స్థలాన్ని పరిశీలించారు.

# శంకర్‌పల్లి యువ శౌర్య సేనకు గిన్నిస్ ఘనత

**గచ్చిబౌలిలో జరిగిన మహా కరాటే ఈవెంట్‌లో 18 వరల్డ్ రికార్డులు**

**ఈ విజయంతో శంకర్‌పల్లి ప్రాంతం క్రీడారంగంలో మరో మైలురాయిని చేరుకుంది.**






**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి ప్రాంతానికి చెందిన యువ శౌర్య సేన కరాటే విద్యార్థులు అంతర్జాతీయ వేదికపై మరోసారి తమ ప్రతిభను చాటుతూ 18 గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించి కీర్తి గడించారు. ఆదివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన భారీ కరాటే కార్యక్రమంలో సుమారు 2000 మంది కరాటే యోధులు పాల్గొన్నారు. 6 సంవత్సరాల చిన్నారుల నుంచి 70 సంవత్సరాల వయోవృద్ధుల వరకు పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ బృందానికి నాయకత్వం వహిస్తున్న రవీందర్ యాదవ్ (బ్లాక్ బెల్ట్ సిక్స్ డాన్) ఇప్పటికే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్, ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీతగా గుర్తింపు పొందారు. వైస్ ప్రెసిడెంట్ పి. గంగాధర్ (కరాటే బ్లాక్ బెల్ట్) కూడా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించి ప్రోత్సాహం అందిస్తున్నారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి యువ శౌర్య సేన విద్యార్థులు సమిష్టిగా అద్భుత ప్రదర్శన ఇస్తూ గిన్నిస్ రికార్డు సాధించడం గర్వకారణమైంది. కోచ్‌ల మార్గదర్శకత్వంలో క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేసిన ఫలితమే ఈ విజయమని నిర్వాహకులు తెలిపారు. రికార్డు సాధించిన విద్యార్థుల్లో రవీందర్ యాదవ్, పసుపులేటి గంగాధర్, గౌస్ పాషా, శ్రీ సాయి కిరీటి, లక్ష్మి, భవ్య శ్రీ, భవిత శ్రీ, కావ్య, సిహెచ్ కావ్య, సిహెచ్ ప్రణతి, సాయి సహస్ర, సుశ్రీత్ రెడ్డి, హరి హరన్, విశాల్ చారి, సాయి హనీష్, ఎం సృజన్, సిహెచ్ జనార్ధన్, రియాన్స్ గౌడ్ తదితరులు ఉన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# ఖమ్మంలో దారుణం

## భర్త, కూతురిని చంపిన రమ్య...?

### మూడు రోజులుగా మృతదేహాలతో...




మూడు రోజులపాటు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం మామిళ్ళ గూడెం లో దారుణం చోటుచేసుకుంది.ఓ ఇంట్లో తండ్రీ కుమార్తె మృతి చెందగా తల్లి మరో కూతురు అపస్మారక స్థితిలో ఉండడాన్ని ఆదివారం రాత్రి పోలీసులు గుర్తించారు. అయితే తండ్రీ కుమార్తె మూడు రోజుల క్రితమే మృతి చెందినట్లు అనుమానం వ్యక్తమవుతుండగా భార్యే హత్య చేసి ఉంటుందని సందేహిస్తున్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనంతనగర్ కి చెందిన కణతాల రాము (34) ఓ డిజిటల్ పత్రికలో విలేకరి గా పని చేస్తూ భార్య రమ్య(30) కుమార్తెలు దివ్య(5) దీక్షిత(3)తో కలిసి మామిళ్ళ గూడెం సాయి బాబా గుడి సమీపంలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. రెండు మూడు రోజులుగా రాముకు ఆయన కుటుంబ సభ్యులు ఫోన్ చేసిన ఎత్తకపోగా ఆయన భార్య రమ్య ఫోన్ ఎత్తి ఆయనకు ఆరోగ్యం బాగా లేక తాను మాట్లాడుతున్నట్లు చెబుతోంది. ఆదివారం ఉదయం ఒక మహిళ రమ్య ఇంటికి వచ్చి పిలవగా రమ్య దుప్పటి కప్పుకుని బయటకు వచ్చి రాము అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరినట్లు చెప్పింది. ఇంట్లో దుర్వాసనపై ఆరా తీయగా ఇంట్లో ఎవరికీ బాగాలేకపోవడంతో శుభ్రం చేయలేదని బదులిచ్చింది. కాగా ఆదివారం రాత్రి రమ్య సోదరుడు వీరి ఇంటికి వచ్చి తలుపు కొట్టగా స్పందన లేకపోవడం దుర్వాసన వస్తుండటంతో పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఖమ్మం టూటౌన్ సీఐ బాలకృష్ణ చేరుకుని ఇంటి తలుపులు పగులగొట్టి చూడగామంచం కింద రాము కూతురు దివ్య మృతదేహాలు కనిపించాయి. గది నిండా రక్తం కారి ఉంది. అప్పటికే ఇద్దరి మృతదేహాలు కుళ్లిపోయి కనిపించాయి. మంచం పక్కనే రమ్య చిన్నకూతురు దీక్షిత అపస్మారక స్థితిలో ఉండటంతో ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు.

**మూడు రోజులుగా మృతదేహాలతో**

మృతదేహాలతో ఇంట్లోనే రమ్య ఉన్నా అబద్ధం ఆడుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. భర్త కుమార్తెను హత్య చేసి గుట్టురట్టు కాకుండా ఎలుకల మందు కాస్త తాగి చిన్న కూతురుకు కూడా తాగించి ఉంటుందని భావిస్తున్నారు. అంతేకాక చిన్న కూతురు తలపై గాయాలు ఉండటంతో ఆమెను కూడా హత్య చేయడానికి పథకం రూపొందించి ఉంటుందని భావిస్తున్నారు. మూడు రోజుల క్రితమే వారు మృతి చెందితే భయపడి తాను బయటకు చెప్పలేదని అంగీకరించినా కారణాలు చెప్పడానికి మాత్రం రమ్య నిరాకరించినట్లు తెలిసింది.



## రక్తదానం చేయండి, ప్రాణదాతలు అవ్వండి

### అన్ని దానాల కన్న, ప్రాణదానం మిన్న

### ఏసిపి రవి కిరణ్ రెడ్డి, సిఐ రాజశేఖర్ రెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి కేపి.హెచ్.బి కాలనీలో చత్రపతి ధర్మరక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు కర్ర వేణుగోపాల్ ఆధ్వర్యంలో తల సేమియా సివిల్ సెల్ నిర్వాహకురాలు కొత్తపల్లి రత్నావళి తో కలిసి సంయుక్తంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారి కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేపి.హెచ్.బి ఏసిపి రవి కిరణ్ రెడ్డి, సీఐ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని ఎండాకాలం వస్తే రక్తం దొరకడం చాలా కష్టమవుతుందని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం అందించాలని కోరారు. అదేవిధంగా నిర్వాహకులు మాట్లాడుతూ దంపతులకు సంబంధించి ప్రెగ్నెన్సీ సమయంలో చేసే పరీక్షల్లో భాగంగా వైద్యుల సైతం రెండు తెలుగు రాష్ట్రాలలో హెచ్.బి ఏ2 అనే పరీక్ష సైతం చేయాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ పరీక్షా నిర్వహిస్తే మొదటి దశలోనే ఇదిని పసికట్టి నివారణ చేసే విధంగా చర్యలు తీసుకోవచ్చని అన్నారు. ఈ విధంగా వ్యవహరిస్తే తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా తల సేమియా రహిత దేశంగా నిలుస్తామని వెల్లడించారు.

## అర్హులైన వారికీ పింఛన్లు ఇవ్వాలని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నా: సీపీఎం పార్టీ




**కూకట్ పల్లి, ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కూకట్ పల్లి జోనల్ కమిషనర్ ఆఫీస్ ముందు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కూకట్ పల్లి మండల మండల కార్యదర్శి ఎం. శంకర్ మహిళా సంఘం మండల కార్యదర్శి ఏ. విజయ లు పాల్గొని వారు మాట్లాడుతు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా బస్తీ లలో పాదయాత్రలు నిర్వహిస్తున్నాం వాటిని పరిష్కారం చెయ్యాలని సోమవారము సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కూకట్ పల్లి జోనల్ కమిషనర్ ఆఫీస్ దగ్గర ధర్నా చేస్తున్నాం అని అన్నారు అర్హులైన ప్రజల కు వెంటనే పింఛన్లు ఇవ్వాలని, కూకట్ పల్లి నియోజకవర్గం లో దోమల బెడదా తో పిల్లలు ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు డే బై డే దోమల మందు పిచికారీ చెయ్యాలి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి దోమల మందు పిచికారీ లో నిర్లక్ష్యం బాగా కనిపిస్తుంది అని అధికారులు అలానే ఏమి పట్టనట్లు వ్యవరస్తున్నారు అని హెచ్చరించారు. స్థానిక సమస్య లు బోర్ లు వెయ్యడం, హైదర్ నగర్ లోని స్మశాన వాటికలకు ప్రహరీ గోడలు డ్రైనేజీ సమస్య లు పరిష్కారం చెయ్యాలని మాట్లాడారు అనంతరం కొత్తగా వచ్చిన కూకట్ పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ ని కలిసి సమస్య లు పరిష్కారం చెయ్యాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమం లో సీపీఎం నాయకులు ధర్మారావు, ఎంవీస్ సత్య వరప్రసాద్, రాములు, సుగుణ,యాదగిరి,శ్రీనివాస్,నర్సమ్మ,సునీత బాధితులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఆర్డీవోగా వెంకటేశ్వర్లుకు అదనపు బాధ్యతలు



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 27: మిర్యాలగూడ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో)గా జి. వెంకటేశ్వర్లుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం నల్లగొండ ఎస్ఎల్బీసీ-1 భూసేకరణ ఆర్అండ్ఆర్ డిప్యూటీ కలెక్టర్గా పనిచేస్తున్న ఆయన, సోమవారం కొత్త బాధ్యతలను స్వీకరించారు.ఇంతకుముందు మిర్యాలగూడ సబ్ కలెక్టర్గా విధులు నిర్వహించిన ఎం. నారాయణ్ అమిత్‌ను గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్గా బదిలీ చేయడంతో, ఆయన స్థానంలో వెంకటేశ్వర్లుకు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు అధికార వర్గాలు తెలిపాయి.బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తహసిల్దారులు, రెవెన్యూ అధికారులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రెవెన్యూ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

## ఘనంగా సెయింట్ ఆంథోనీ హైస్కూల్‌లో 29వ వార్షికోత్సవ వేడుకలు




ముఖ్య అతిథిగా పాల్గొన్న చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ పరిధిలో ఆదివారం సెయింట్ ఆంథోనీ హైస్కూల్ 29వ వార్షికోత్సవ వేడుకలు అద్భుతంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల కళా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఆయన ప్రసంగంలో విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ జీవన్ సూర్య, హెడ్మాస్టర్ దియానా జీవన్ సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖుల్లో న్యూ జీనియస్ హైస్కూల్ కరస్పాండెంట్ మోహన లక్ష్మీ రెడ్డి, సంజయ్ గాంధీ, కాలనీ అధ్యక్షుడు నారాయణ, డాకురి అక్కిరెడ్డి ఉండగా, వారిని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల ప్రతిభ, పాఠశాల కృషి కలిసి ఒక అందమైన వేడుకగా నిలిచిన ఈ వార్షికోత్సవం అందరినీ ఆకట్టుకుంది.

## రక్తదానం చేయండి ఇతరుల ప్రాణాలను కాపాడండి

### జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్)::** తలసీమియా రహిత తెలంగాణ రాష్ట్రం కోసం చత్రపతి ధర్మ రక్షణ సేన అధ్యక్షుడు కర్ర వేణు గోపాల్ ఆధ్వర్యంలో కేపీహెచ్బీ రోడ్ నెంబర్ 1 లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తలసీమియా సోకిన వారికి నెలకు ఒకసారి రెండు నెలలకు ఒకసారి రక్త మార్పిడి చేయవలసి ఉంటుంది. ఇప్పుడు వేసవికాలం కావడంతో రక్తం కొరత ఏర్పడుతుంది దానికి స్పందించి చత్రపతి ధర్మరక్షణ సేన తలసీమియా వ్యాధిగ్రస్తులకు సపోర్టుగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ తలసీమియా రహిత తెలంగాణ ఏర్పాటు కోసం అందరం కృషి చేయాలని ,ప్రపంచంలోనే తయారు చైయలేనిది అంటే కేవలం రక్తం ఒకటే అని,యువత ఇలాంటి రక్తం దానం చేయడం చూసి ఒక్క సారి రక్తదానం చేస్తే మీ జీవితంలో మీరు ఒక్క రోగి ప్రాణాన్ని కాపాడినట్టే, మీ కుటుంబం కూడా 'రక్తదాత' కుటుంబంగా గుర్తించ పడుతుందని వారిని అభినందించారు . కర్ర వేణుగోపాల్ సోమవారము 122 యూనిట్ ల రక్తం దాతల నుండి సేకరించామని తెలిపారు. సహకరించిన రక్త దాతలను, వారి కమిటీ సభ్యులందరినీ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కర్రి. బాలసుబ్రమణ్యం, గాలి అనిత ,తాండూర్ సునీత,జి.నాగేంద్ర ప్రసాద్,నాగేశ్వర్ గుప్తా,ఎస్. పవన్,కర్ర.లక్ష్మీ ప్రసన్న,కే. లక్ష్మి,పి. పవన్, వినోద్, హరిబాబు మరియు జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలెబోయిన శ్రీనివాస్, సలాది శంకర్, దాసరి వెంకట్ , తదితరులు పాల్గొన్నారు.



## అస్మిత ఖేలో ఇండియా బాలికల ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

### మొదటి రోజే సత్తా చాటిన నిజామాబాద్, ఆదిలాబాద్

### హోరా హోరీగా సాగిన రంగారెడ్డి, కరీంనగర్ మ్యాచ్ లు

**రామకృష్ణాపూర్ ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్) :** రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక సింగరేణి ఠాగూర్ స్టేడియంలో మూడు రోజులపాటు జరగనున్న అస్మిత ఖేలో ఇండియా అండర్-16 బాలికల రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2026 పోటీలు సోమవారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభ కార్యక్రమంలో అతిథులు క్రీడా పతాకాన్ని ఎగరవేయగా,అనంతరం క్రీడాకారిణులు గౌరవ వందనం చేపట్టారు .మొదటి రోజునే జరిగిన మ్యాచ్‌లు ఆసక్తికరంగా సాగాయి. గ్రౌండ్ నంబర్-1, గ్రౌండ్ నంబర్-2లో నిర్వహించిన పోటీల్లో పలు జట్లు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించాయి.గ్రౌండ్ నంబర్-1లో మొదటి మ్యాచ్‌లో డీకేఆర్ఎఫ్‌సీ నిజాంబాద్ జట్టు గజ్వేల్ జీఎఫ్‌సీపై పూర్తి ఆధిపత్యం చాటింది. ఏకపక్షంగా సాగిన ఈ పోటీలో నిజాంబాద్ జట్టు 7-0 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించింది.రెండో మ్యాచ్‌లో ఆదిలాబాద్‌కు చెందిన 11 స్టార్స్ పీకేఆర్ క్లబ్ జట్టు సిద్దిపేట ఎస్ఎఫ్‌సీపై అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఈ మ్యాచ్‌లో ఆదిలాబాద్ జట్టు 13-0 భారీ స్కోర్‌తో విజయం సాధించింది.గ్రౌండ్ నంబర్-2లో..మొదటి మ్యాచ్‌లో రంగారెడ్డి స్పోర్ట్స్ స్కూల్ జట్టు హైదరాబాద్ స్కై కింగ్స్‌పై ఉత్కంఠభరిత పోరులో 1-0 తేడాతో విజయం సాధించింది.రెండో మ్యాచ్‌లో కరీంనగర్ కేఎఫ్‌సీ జట్టు వనపర్తి వీఎఫ్‌సీపై 1-0 గోల్తో గెలుపొందింది. .ఈ పోటీల్లో పాల్గొన్న జట్ల క్రీడాకారిణులు ఉత్సాహంగా ఆడి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.



## ప్రతి కుటుంబం ఖచ్చితంగా వివరాలు నమోదు చేసుకోవాలి

### జనగణనతో పథకాల ప్రయోజనాలు సరిగ్గా అందుతాయి

### ఖమ్మంలో వివరాలను నమోదు చేసుకున్న భట్టి



ఖమ్మం,ఏప్రిల్27: రాష్ట్రంలోని ప్రజలందరు జనగణనలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రజలంతా తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని ప్రోత్సహిస్తూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా ఈ పక్రియను పూర్తి చేశారు. ఈ విధానం ద్వారా జనగణనలో సమాచార సేకరణ సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో జనగణన 2027 పక్రియలో భాగంగా, ప్రతి కుటుంబం తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని చెప్పారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు సరిగ్గా అందుతాయని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, చీఫ్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్, టెక్నీకల్ అసిస్టెంట్ హిమవర్ష తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.